కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు జిల్లా ఇన్‌చార్జ్‌లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199

# పలనాడు జ్యోతి

అక్షరమే ఆయుధంగా...

తెలుగు దినపత్రిక

కావలెను

పలనాడు జ్యోతి తెలుగు పత్రికలో పనిచేయుటకు నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను

ఎడిటర్, రామిశెట్టి శ్రీనివాసరావు
సెల్ : 8555001028

పలనాడుజ్యోతి ఏపి స్టేట్ కో-ఆర్డినేటర్
ఎం. భవాని ప్రసాద్
సెల్ : 7730833886

సంపుటి : 02 సంచిక :222 ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు, శుక్రవారం.18.07.2025 పేజీలు :8, వెల : రూ.4

## జలాలతోనే రాయలసీమకు సిరి : చంద్రబాబు

కర్నూలు,పలనాడు జ్యోతి : జలాలతోనే రాయలసీమకు సిరి అని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. నందికొట్కూరు మండల పరిధిలోని మల్యాల వద్ద గురువారం హంద్రీనీవా కు నీటి విడుదల అనంతరం అల్లూరు వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ ఒక్క సారి అధికారమిస్తే.. ఐదేళ్లపాటు రోడ్లన్నీ గుంతలు కొట్టారు. వాళ్లు చేసిన గుంతలను నేటి వరకు పూడ్చి వేశామన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి చేస్తాం.. సంక్షేమం అందిస్తాం.. అని ప్రకటించిన మేరకు మాటను నిలబెట్టుకున్నామన్నారు.

పెన్షన్ పెంచడానికి గత వైసీపీ ప్రభుత్వంకు మనసు రాలేదన్నారు. ఐదేళ్లు సమయం తీసుకున్నారు. పేద కుటుంబాలకు పెద్ద కొడుకుగా ఉంటున్నా.. పెన్షన్లను ఒకేసారి నాలుగు వేల రూపాయలకు పెంచాం. దివ్యాంగులకు ఆరు రెట్ల మేర పెన్షన్ పెంచాం, రూ.33వేల కోట్లకు పైగా పెన్షన్లు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఏపీనే అన్న విషయం గుర్తు చేశారు. తల్లికి వందనం చెప్పినట్టు అందరికీ ఇస్తున్నాం.. ఇదీ మా విశ్వసనీయత మారుపేరుగా సీఎం పేర్కొన్నారు. పేదలకు తిండి పెట్టడం నేరమా..? గత ప్రభుత్వం అన్న క్యాంటీన్లను మూసేసింది. కానీ కూటమి ప్రభుత్వం రాగానే అన్న క్యాంటీన్లను తెరిపించాం.. పేదవారికి కడుపు నిండా అన్నం పెడుతున్నామన్నారు. పేదలకు సంక్షేమం అందించడాన్ని గొప్పగా భావించడం లేదు.. ఓ బాధ్యతగా తీసుకున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

శ్రీశైలం మల్లన్న దగ్గర ప్రారంభమయ్యే నీళ్లు.. తిరుమల వెంకన్న వరకు తీసుకెళ్లవచ్చు అన్నారు. దేవుళ్లను కూడా అనుసంధానం చేసి.. జలహారతి ఇద్దాం.. ఈ రకమైన ప్రణాళికలతో ముందుకెళ్తున్నట్టు చెప్పారు. రాయలసీమ ప్రాజెక్టులను పూర్తి చేసుకోగలిగితే.. రైతుల కష్టాలు శాశ్వతంగా తొలగిపోతాయన్నారు. ఢిల్లీ లో రెండు రాష్ట్రాల మధ్య నీటి సమస్యలపై చర్చ జరిగింది. ఒక్కొక్కసారి కొన్ని ఇబ్బందులు ఉంటాయి.. రాజకీయాలు ఉంటాయి.. కానీ వీటిని అధిగమించి సమస్యను పరిష్కరిస్తామన్నారు. నన్ను తిట్లు తిట్టినా.. శాపనార్థాలు పెట్టినా.. నేను మనస్సుకు తీసుకోను.. వెనకడుగు వేయను. క్లైమోర్ మైన్లే నన్నేమీ చేయలేకపోయాయి.. ఈ విమర్శలు నన్నేం చేయగలవని చంద్రబాబు పేర్కొన్నారు.

పరిశ్రమను స్థాపించాలంటే నీటి సౌకర్యం కావాలని కియా వాళ్లు అడిగారు. పెనుగొండ సమీపంలో గొల్లపల్లి రిజర్వాయర్ ను 8 నెలల్లో పూర్తి చేసి.. కియా పరిశ్రమ వచ్చేలా చేసిన విషయాన్ని గుర్తు చేశారు. హంద్రీనీవా ద్వారా 6 లక్షల ఎకరాలకు పైగా సాగునీరు.. 33లక్షల మందికి తాగు నీరు ఇస్తున్నాం. రాయలసీమ ప్రజల చిరకాల కలను నెరవేర్చామన్నారు. 2019లో ఓ పార్టీ అధికారంలోకి వచ్చింది. ఒక్క ఛాన్స్ అన్నారు.. ప్రజలూ ఏమారారు.. చంద్రబాబు బాగానే చేస్తున్నారు.. కానీ ఓసారి ఛాన్స్ ఇచ్చి చూద్దామని అనుకున్నారు. కానీ ఒక్క ఛాన్స్ ఇస్తే.. ఐదేళ్ల పాటు.. బాదుడే బాదుడు.. నరుకుడే నరుకుడే అన్న ధోరణిలో వ్యవహరించారన్నారు.

రాయలసీమ ప్రాజెక్టులకు రూ.12 వేల కోట్లకు పైగా ఖర్చు పెట్టిన పార్టీ టీడీపీ పార్టీ అన్నారు. వైసీపీ ఐదేళ్లు అధికారంలో ఉండి కనీసం రూ.2 వేల కోట్లు కూడా ఖర్చు పెట్టలేదన్నారు. రాయలసీమ అంటూ సెంటిమెంట్ ను వైసీపీ రెచ్చగొడుతుంది.. కులాల మధ్య చిచ్చు పెడుతుంది. మాటలు చెప్పడం ఈజీ.. కానీ పనిచేయడం చాలా కష్టమన్నారు. హంద్రీ-నీవాపై వైసీపీ ఒక్క రూపాయి అయినా ఖర్చు పెట్టిందా..? అని ప్రశ్నించారు. కుప్పంలో పెద్ద డ్రామా వేశారు. కాల్వల్లో నీళ్లు లేవు.. ట్యాంకర్లతో నీళ్లు తెచ్చారు.. డమ్మీ గేట్లు పెట్టి.. నీళ్లిచ్చామన్నారు. అలాంటి డ్రామాలు ప్రజలకు



అవసరమా..? అన్ని ప్రాజెక్టులను పూర్తి చేసింది టీడీపీ.. ప్రాజెక్టులను చెడగొట్టింది వైసీపీ అన్నారు.

పిల్లలకు పాఠాలు చెప్పే టీచర్లు లేకుండా పాఠశాలలు నడిపారు. కానీ తాము అధికారంలోకి రాగానే మెగా డీఎస్సీ ప్రక్రియ చేపట్టామన్నారు. రాష్ట్రంలో 16వేల మందికి పైగా టీచర్లను రిక్రూట్ చేసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. కోటి ఇళ్లకు వెళ్లి ప్రభుత్వం చేస్తున్న మంచిని చెబుతున్నాం.. ఆశీర్వదించమని కోరుతున్నామన్నారు. చిత్తూరులో మామిడి ధరలు పడిపోయాయి.. కిలోకు రూ.4 అందించి ఆ రైతులను ఆదుకున్న విషయాన్ని గుర్తు చేశారు. పొగాకు ధర పడిపోతే.. ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందన్నారు. కేంద్రం రైతులకు పీఎం కిసాన్ డబ్బులు వేయగానే.. రాష్ట్ర ప్రభుత్వం కూడా అన్నదాత సుఖీభవ డబ్బులు వేస్తుందన్నారు.. మూడు విడతల్లో అన్నదాత సుఖీభవ డబ్బులు జమ చేయనున్నట్లు తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పిస్తామన్నారు. నిరుద్యోగ భృతిని ఇస్తాం.. కుటుంబాలకు భారం కానివ్వమన్నారు. ఉపాధి కల్పిస్తాం.. ఉద్యోగాలు వచ్చేలా బాధ్యత తాము తీసుకుంటామన్నారు. 700కు పైగా ప్రభుత్వ సర్వీసులను వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు.

గతంలో తాను మాత్రమే పరుగులు పెట్టేవాడిని.. ఇప్పుడు తనతో పాటు ప్రజా ప్రతినిధులను.. అధికారులను కూడా పరుగులు పెట్టిస్తానన్నారు. ప్రభుత్వం మామిడి రైతులకు అండగా నిలుస్తుంటే.. చిత్తూరు వెళ్లి రోడ్ల మీద మామిడి కాయలు పోసి దుర్మార్గం చేశారు.. కుట్రలు పన్నారు. వివేకా మరణాన్ని గుండెపోటు అన్నారు.. ఆ తర్వాత గొడ్డలి పోటు అని తేలిన విషయాని గుర్తు చేశారు. ఆ హత్య నెపాన్ని నాపైనే నెట్టారు. వాళ్లు చేసిన నేరాన్ని ఓ ముఖ్యమంత్రి పైనే నెట్టగలిగారంటే.. సామాన్యులు ఓ లెక్కా అన్నారు. వివేకా హత్య కేసులో అరెస్ట్ కాకుండా ఉండేందుకు కర్నూల్లోనే ఉండి గుండెపోటు డ్రామా ఆడారన్నారు.

ఇకపై నన్ను మోసం చేయలేరు.. తోక జాడిస్తే.. కత్తిరిస్తా

రాయలసీమలో ముఠా కక్షలను నేనే తుదముట్టించాను.. సొంత పార్టీ వారినైనా నేను వదిలి పెట్టలేదన్నారు. సీమలో ముఠాలు లేకుంటే.. ఈ ప్రాంతం దేశంలో అద్భుతమైన అభివృద్ధి సాధిస్తుందన్నారు. నక్సలిజం వద్దని చెబితే.. నన్ను అంతమొందించేందుకు క్లైమోర్ మైన్లు పెట్టారు. ఓ పార్టీకి రాయలసీమ అంటే రాజకీయం. నాకు రాయలసీమ అంటే నీళ్లు అభివృద్ధి వంటివి అన్న విషయం ముఖ్యమంత్రి గుర్తు చేశారు.

## వంశీకి చుక్కెదురు - హైకోర్టు ముందస్తు బెయిల్ ఉత్తర్వులు పక్కన పెట్టిన సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : గన్నవరం వైఎస్సార్సీపీ నేత వల్లభనేని వంశీకి సుప్రీంకోర్టులో చుక్కెదురైంది. ముందస్తు బెయిల్ ఇస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సర్వోన్నత న్యాయస్థానం పక్కనపెట్టింది. ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను జస్టిస్ సంజయ్ కుమార్, జస్టిస్ సతీష్‌చంద్ర శర్మ ధర్మాసనం అనుమతించింది. రాష్ట్ర ప్రభుత్వ వాదనలు వినకుండా బెయిల్ ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు తప్పుబట్టింది.

ఈ పిటిషన్‌పై తాజాగా విచారణ చేపట్టాలని ఆదేశించింది. కేసు మెరిట్స్‌లోకి, పీటీ వారెంట్స్‌లోకి వెళ్లట్లేదని స్పష్టం చేసిన సుప్రీంకోర్టు ఇరువురి వాదనలు విని మెరిట్స్ ఆధారంగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. వారం రోజుల్లో కౌంటర్ దాఖలు చేస్తామని ఏపీ ప్రభుత్వం తరఫు న్యాయవాది తెలిపారు. ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేసిన 4 వారాల్లో విచారణ ముగించి తీర్పు ఇవ్వాలని ధర్మాసనం పేర్కొంది.

ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్ల నష్టం: గనుల అక్రమ తవ్వకాలకు పాల్పడిన కేసులో నిందితుడు, వైఎస్సార్సీపీ మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీకి ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో అప్పీల్ చేసిన విషయం తెలిసిందే. వైఎస్సార్సీపీ ప్రభుత్వ హయాంలో గన్నవరం నియోజకవర్గం పరిధిలోని బాపులపాడు,




గన్నవరం, విజయవాడ గ్రామీణ మండలాల పరిధిలో వల్లభనేని వంశీ, ఆయన అనుచరులు గనులను కొల్లగొట్టి ప్రభుత్వ ఖజానాకు రూ.195 కోట్లకు పైగా నష్టం కలిగించారంటూ కృష్ణా జిల్లా గనులశాఖ అధికారి (ఎఫ్ఏసీ) పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆయా వ్యక్తులకు తెలియకుండా వారి పేర్లపై ఫోర్జరీ పత్రాలు సృష్టించి సహజ వనరులను దోచుకున్నారని పేర్కొన్నారు. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం చేపట్టిన విచారణలో వంశీ పాత్ర ఉన్నట్లు తేలిందన్నారు.

విజిలెన్స్ విచారణలో వెల్లడి : ఈ ఫిర్యాదు ఆధారంగా గన్నవరం పోలీసులు వంశీ తదితరులపై కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిలు కోసం వంశీ హైకోర్టును ఆశ్రయించారు. నిందితుడు తరఫున మాజీ అడ్వొకేట్ జనరల్, సీనియర్ న్యాయవాది ఎస్. శ్రీరామ్ వాదనలు వినిపించారు. పోలీసుల తరఫు సీనియర్ న్యాయవాది వాదనలు వినిపిస్తూ గనుల అక్రమ తవ్వకాల ద్వారా ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం చేశారని విజిలెన్స్ విచారణలో తేలిందని ఆ నివేదిక ఆధారంగా కేసు నమోదు చేశామన్నారు.

హైకోర్టులో ముందస్తు బెయిల్ : పీటీ వారెంట్ అమలు చేయబోమని ఇప్పటికే ఏజీ హైకోర్టుకు హామీ ఇచ్చిన నేపథ్యంలో అరెస్ట్ గురించి పిటిషనర్ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తెలిపారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు సమయం కావాలని, ఆ తర్వాత విచారణ జరపాలని అభ్యర్థించారు. ఈ ఏడాది మే 29న ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్. హరినాథ్ విచారణ జరిపారు. వంశీకి ముందస్తు బెయిలు మంజూరు చేశారు. హైకోర్టు ఉత్తర్వులపై రాష్ట్ర పబ్లిక్ ప్రాసిక్యూటర్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. తాజాగా విచారణ చేపట్టిన న్యాయస్థానం ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను అనుమతించింది.

## హంద్రీనీవా నుంచి నీటిని విడుదల చేసిన సీఎం చంద్రబాబు

కర్నూలు,పలనాడు జ్యోతి : నందికొట్కూరు మండలం మల్యాల గ్రామం హెచ్ఎన్ఎస్ఎస్ పంపింగ్ స్టేషన్ వన్ నుంచి హంద్రీనీవా సుజల స్రవంతి కాల్వకు శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నీటిని విడుదల చేశారు. మల్యాలలోని హెచ్ఎన్ఎస్ఎస్ ప్రాజెక్టు పంపింగ్ స్టేషన్ వన్ వద్దకు మధ్యాహ్నం 1.40 గంటలకు చంద్రబాబు చేరుకున్నారు. ముఖ్యమంత్రికి మంగళ వాయిద్యాలతో ఆహ్వానం పలికి.. వేదమంత్రాలతో పండితులు ఆశీర్వచనం చేశారు.

ఈసందర్భంగా హెచ్ఎంఎస్ఎస్ ప్రాజెక్టు కు సంబంధించి జలవనరుల శాఖ అక్కడ ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను, ప్రాజెక్టు అలైన్ మెంట్ ఆయకట్టు, కృష్ణా రివర్ బేసిన్ మ్యాపులను సీఎం తిలకించారు. ప్రాజెక్టుకు సంబంధించిన అంశాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే పంపింగ్ స్టేషన్ వ్యూ పాయింట్ నుంచి నీటిని పరిశీలించారు. అనంతరం వేద పండితుల ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పంపింగ్ స్టేషన్ లో స్విచ్ ఆన్ చేసి శ్రీశైలం కృష్ణా జలాలను ఎత్తిపోతల ద్వారా హెచ్ఎన్ఎస్ఎస్ కాలువకు నీటిని విడుదల చేశారు. ఈసందర్భంగా ప్రాజెక్టుపైకి చేరుకొని మల్యాల ఎత్తిపోతల వద్ద హంద్రీనీవా జలాలకు జలహారతులు ఇచ్చి, రైతుల హర్షధ్వానాల మధ్య పట్టు వస్త్రాలు సమర్పించారు.

అనంతరం శ్రీశైలం బ్యాక్ వాటర్స్ నుంచి సీమ జిల్లాలకు వివిధ కాల్వలకు.. రిజర్వాయర్లకు విడుదల చేసిన నీటిని సక్రమంగా వినియోగించుకునేలా ప్రణాళిక బద్ధంగా వ్యవహరించాలని చంద్రబాబు సూచించారు. ఇరిగేషన్ శాఖ అంటే ప్రాజెక్టులు.. కాల్వలే కాకుండా.. భూగర్భ జలాల వినియోగం వంటివి కూడా చూసుకోవాలన్నారు. తిరుపతి వద్ద గాలేరు-నగరి, హంద్రీ-నీవా, సోమశిల-స్వర్ణముఖి



కలిసేలా ప్రణాళికలు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా ఇన్చార్జి మంత్రి పయ్యావుల కేశవ్, జిల్లా మంత్రులు బీసీ జనార్దన్ రెడ్డి, ఎన్ఎండీ ఫరూఖ్, జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా, ఎస్పీ అధిరాజ్ సింగ్, ఎంపీ బైరెడ్డి శబరి, ఎమ్మెల్యేలు గిత్త జయసూర్య, భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖర్ రెడ్డి, గుమ్మనూరు జయరాం, మాజీ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ, పార్లమెంట్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి మాండ్ర శివానందరెడ్డి, జల వనరుల శాఖ సీఈలు ఎస్.కబీర్ భాష, నాగరాజు, టీజీపీ ఎస్ఈ ప్రతాప్, ఇరిగేషన్ ఎస్ఈ పాండురంగయ్య, ఆర్డీవో విశ్వనాథ్, ప్రాజెక్టు ఈఈలు, డీఈలు, నీటి సంఘాల ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షణ్ 2024-25లో ఏపీకి ఐదు ప్రతిష్మాత్మక పురస్కారాలు..

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెల్చుకుని వావ్ అనిపించింది. స్వచ్ఛ సర్వేక్షన్-2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ అవార్డులు స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్ లాల్‌తోపాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయపూర్వకంగా అభినందించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు ఏపీ సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి నారాయణ వెల్లడించారు.



తెలంగాణలో

ఇదే సమయంలో తెలంగాణ నుంచి క్లీనెస్ట్ కంటోన్మెంట్ బోర్డ్ విభాగంలో సికింద్రాబాద్ కంటోన్మెంట్ మొదటి స్థానాన్ని సొంతం చేసుకుంది. తెలంగాణ రాజధాని హైదరాబాద్ వ్యర్థాల రహిత నగరం విభాగంలో 7 స్టార్ రేటింగ్ సాధించి, గతంలో ఉన్న 5 స్టార్ రేటింగ్‌ను మెరుగుపరుచుకుని సత్తా చాటింది. అంతేకాదు ప్రామిసింగ్ స్వచ్ఛ షహర్ జాబితాలోనూ హైదరాబాద్ తన స్థానాన్ని నిలబెట్టుకుంది.

ఈ సారి మొత్తం అవార్డులు..

స్వచ్ఛ సర్వేక్షణ్ 2024- 25.. 9వ ఎడిషన్ వేడుక ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.. విజేత నగరాలకు అవార్డులను అందజేశారు. ఈ సర్వేలో 4,500కి పైగా నగరాలను 10 ప్రమాణాలు, 54 సూచికల ఆధారంగా పరిశీలించారు.

ఈ సంవత్సరం అవార్డులను 4 విభాగాల్లో ప్రదానం చేశారు. ఎ) సూపర్ స్వచ్ఛ లీగ్ నగరాలు, బి) 5 జనాభా వర్గాలలో టాప్ 3 క్లీన్ సిటీలు, సి) ప్రత్యేక వర్గం గంగా నగరం, కంటోన్మెంట్ బోర్డు, సఫాయి మిత్ర సురక్ష, మహా కుంభ్, డి) రాష్ట్ర స్థాయి అవార్డు, ప్రామిసింగ్ క్లీన్ సిటీ ఆఫ్ స్టేట్/యుటి. ఈ ఏడాది మొత్తం 78 అవార్డులు ప్రదానం చేశారు.

నోయిడా కూడా..

కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ మిషన్-అర్బన్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ వేడుకలో దేశవ్యాప్తంగా మున్సిపల్ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులు, పారిశుధ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇండోర్ తన అసాధారణ పనితీరుతో మరోసారి అందరి దృష్టిని ఆకర్షించింది. రెండో స్థానంలో సూరత్, మూడో స్థానంలో నవీ ముంబై నిలిచాయి. 3-10 లక్షల జనాభా ఉన్న నగరాల విభాగంలో నోయిడా మొదటి స్థానంలో ఉండగా, చండీగఢ్, మైసూర్ తర్వాతి స్థానాల్లో నిలిచాయి. తెలుగు రాష్ట్రాల నుంచి విజయవాడ కూడా ఈ జాబితాలో స్థానం సంపాదించి అదరగొట్టింది.

## ఈ నెల 21 నుంచి పార్లమెంట్ వర్షకాల సమావేశాలు

**నెల రోజుల పాటు లోక్‌సభ, రాజ్యసభ సమావేశాలు**

**కీలకమైన ఎనిమిది బిల్లులు ప్రవేశపెట్టనున్న కేంద్రం**

**పలు అంశాలపై ప్రశ్నించేందుకు ప్రతిపక్షాలు రెడీ**

**పహల్గామ్ ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్‌పై హాట్ హాట్ చర్చ**

న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఈ నెల 21వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయి. సమావేశాలు ఆగస్టు 21 వరకు జరగనున్నాయి. వాస్తవానికి ఈ సమావేశాలు ఆగస్టు 12వ తేదీ వరకే నిర్వహించాలని అనుకున్నారు. కానీ, తర్వాత ఆగస్టు 21వ తేదీ వరకు పొడిగించారు. ఈసారి సమావేశాలు హాట్ హాట్‌గా సాగే పరిస్థితులు కనిపిస్తున్నాయి. పహల్గామ్ ఉగ్ర దాడి, ఆపరేషన్ సిందూర్ తర్వాత పార్లమెంట్ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఈ అంశాలను ప్రతిపక్షాలు కీలకంగా ప్రస్తావించే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. వాస్తవంగా ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కానీ, అందుకు అధికార పార్టీ నిరాకరించింది. ఇక.. బీహార్ ఎన్నికల ముందు ఈసీ చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌పై కూడా సభలో కాంగ్రెస్ లేవనెత్తే అవకాశం ఉంది.

ఎనిమిది బిల్లులు, కీలక చర్చలు..

ఈ సమావేశాల్లో ఎనిమిది బిల్లులు ప్రవేశపెట్టాలని కేంద్రం కసరత్తు చేస్తోంది. ఆదాయపు పన్ను సంస్కరణ, క్రీడా పాలన, భూ వారసత్వ సంరక్షణతో సహా 8 బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన పొడిగింపు



కోసం ప్రభుత్వం ఉభయ సభల ఆమోదాన్ని కోరనుంది. ఫిబ్రవరి 13, 2025న రాష్ట్రపతి జారీ చేసిన ప్రకటన ద్వారా మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. అంతేకాకుండా.. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యశ్వంత్ వర్మపై పార్లమెంటులో అభిశంసన తీర్మానం కూడా ప్రవేశపెట్టే అవకాశం ఉంది. అలాగే నేషనల్ స్పోర్ట్స్ గవర్నెన్స్ బిల్లు, జియోహెరిటేజ్ సైట్స్, జియో రెలిక్స్ (సంరక్షణ, నిర్వహణ) బిల్లు, మైన్స్ అండ్ మినరల్స్ (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు, నేషనల్ యాంటీ డోపింగ్ (సవరణ) బిల్లు, మణిపూర్ వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లులు ప్రవేశపెట్టే చాన్సుంది. కాగా, అధికార-ప్రతిపక్షాలు వ్యూహాలు, ప్రతి వ్యూహాలు రచిస్తున్నాయి. ప్రతిపక్షాన్ని దీటుగా ఎదుర్కొనేందుకు అధికార పార్టీ సిద్ధపడుతోంది.

## డిసెంబర్ నాటికి టిడ్కో గృహాల అప్పగింత

కాకినాడ :పలనాడు జ్యోతి: కాకినాడ జిల్లాలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాలన్నిటినీ వచ్చే డిసెంబరు నాటికి పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి, మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరి నారాయణ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలెక్టరేట్‌లో ఆయన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. సమావేశంలో తొలుత జిల్లా కలెక్టర్ షాన్ మోహన్ సగిలి గత సమావేశంలో చర్చించిన అంశాలపై చేపట్టిన చర్యలను కమిటీకి వివరించారు. మంత్రి నారాయణ మాట్లాడుతూ ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు పి-4 కార్యక్రమంలో చైతన్యవంతమైన భాగస్వామ్యం వహించాలని సూచించారు. జిల్లాలో 47 వేల మంది రైతులు 21,400 హెక్టార్లలో ప్రకృతి



వ్యవసాయం చేపటేలా ప్రోత్సహించామన్నారు. 69 వేల మంది కౌలు రైతులకు సిసిఆర్‌సి కార్డులు జారీ చేసే లక్ష్యం చేపట్టి ఇప్పటి వరకూ 23,636 మందికి కార్డలు జారీ చేశామని, 1914 మంది రైతులు పంటరుణాలు పొందారని తెలిపారు.

# బనకచర్లను ఆపేందుకు ఎందాకైనా పోరాడుతాం.. కెటిఆర్

## సీఎం రేవంత్ నిర్ణయం మారకపోతే మరో ఉద్యమం
## ఇరిగేషన్‌పై రేవంత్‌కు అవగాహన లేదు
## గోదావరి జలాలపై బీజేపీ వైఖరి చెప్పాలి
## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



సిరిసిల్ల,పలనాడు జ్యోతి : గోదావరి జలాలపై కేంద్రంలోని బీజేపీ వైఖరి చెప్పాలని, బనకచర్లపై పోరాటానికి ఎందాకైనా సిద్ధమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. సిరిసిల్లలో పర్యటించిన ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ నీళ్లను తీసుకుపోతామంటే ఊరుకునేది లేదని వార్నింగ్ ఇచ్చారు. ఏపీతో చర్చల అంశాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఉపసహరించుకోవాలని, ఒకవేళ నిర్ణయం మారకపోతే మరో ఉద్యమం తప్పదని హెచ్చిరించారు. తెలంగాణలో కోవర్టు పాలన నడుస్తోందని ఎద్దేవా చేశారు.

బీజేపీ వైఖరి చెప్పాలి

గోదావరి జలాలపై బీజేపీ వైఖరి చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఢిల్లీలో సమావేశం పెట్టించింది, కమిటీ వేసేది చంద్రబాబేనని, తెలంగాణకు మళ్లీ ద్రోహం చేసేందుకు పెద్ద కుట్రే జరుగుతోందని కామెంట్ చేశారు. ఏపీ ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన బనకచర్లపై పోరాటానికి ఎక్కడి వరకైనా సిద్ధంగా ఉన్నామని అన్నారు. నీళ్ల వాటాలు తేలాకే ఏ ప్రాజెక్ట్ చేపట్టాలని పేర్కొన్నారు. రేవంత్‌రెడ్డికి ఇరిగేషన్ గురించి తెలియదని.. ఆయనకు తెలిసింది రియల్‌ఎస్టేట్, బ్లాక్ మెయిల్ దందాలేనని ఆరోపించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో కేసీఆర్ రాయలసీమకు కూడా ప్రయోజనం కలగాలనే ఆకాంక్షించారని.. చంద్రబాబులా ఎత్తులకు పైఎత్తులు వేస్తూ కుట్రలు చేయలేదని కేటీఆర్ మండిపడ్డారు.

మాకూ ఒక రోజు వస్తుంది ౹ పోలీసులకు కేటీఆర్ హెచ్చరిక

మకూ ఒక రోజు వస్తుందని, పోలీసులకుబ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ హెచర్చించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఒక పోస్టు పెట్టారు. ఎ బీఆర్ఎస్ సోషల్‌మీడియా యాక్టివిస్ట్ దుర్గం శశిధర్ గౌడ్ అలియాస్ నల్లబాలు విషయంలో పోలీసుల తీరుపై కేటీఆర్ మండిపడ్డారు. ఎవరూ అధికారంలో శాశ్వతంగా ఉండరని.. తమకూ ఒక రోజు వస్తుందని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ఆయన హెచ్చరించారు. కొణతం దిలీప్ చేసిన ట్వీట్‌ను ట్యాగ్ చేస్తూ ఈ మేరకు కేటీఆర్ స్పందించారు.

భయానక పరిస్థితులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారు

రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు, భయానక పరిస్థితులను ప్రజలు గమనిస్తూనే ఉన్నారని కేటీఆర్ తెలిపారు. అధికారంలో ఎవరూ శాశ్వతంగా ఉండరనే విషయాన్ని గుర్తుంచుకోవాలని తెలంగాణ డీజీపీ జితేందర్‌ను ఉద్దేశించి అన్నారు. అప్పుడు ప్రతి చర్యను సమీక్షిస్తామని ట్వీట్ చేశారు. న్యాయవ్యవస్థపై తమకు పూర్తి నమ్మకం ఉందని.. దీనిపై పోరాడుతూనే ఉంటామని తెలిపారు.

# గాల్లో ఉండగానే ఇంజిన్ ఫెయిల్!
# ఇండిగో విమానం ఎమర్జెన్సీ ల్యాండింగ్




న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : దిల్లీ నుంచి గోవాకు వెళ్తున్న ఇండిగో విమానం ఇంజిన్‌లో సమస్య తలెత్తడం వల్ల ముంబయి విమానాశ్రయంలో అత్యవసరంగా ల్యాండ్ అయ్యింది. బుధవారం (జులై 16) రాత్రి 9 గంటలకు ముంబయిలో ల్యాండ్ చేసినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నాయి.

అధికారులు తెలిపిన వివరాలు ప్రకారం, విమానం ల్యాండ్ అయిన తర్వాత ప్రయాణికులు సురక్షితంగా దిగినట్లు ముంబయి విమానాశ్రయం ప్రతినిధి తెలిపారు. ప్రయాణికులను ప్రత్యామ్నాయ విమానాల ద్వారా దిల్లీకి తరలించేందుకు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. దీని వల్ల విమానాశ్రయ కార్యకలాపాలపై ఎటువంటి ప్రభావం పడలేదని తెలిపారు.

ఈ విమానంలో ఉన్న రెండు ఇంజిన్?లో ఒకటి పనిచేయకపోవడం వల్ల విమానాన్ని ముంబయికి మళ్లించాల్సి వచ్చిందని సంబంధిత వర్గాలు తెలిపాయి. దీంతో అత్యవసర పరిస్థితిని ప్రకటించామని పేర్కొన్నాయి. అయితే ఈ విమానంలో సాంకేతిక లోపం తలెత్తడం వల్లే ముంబయిలో విమానాన్ని ల్యాండ్ చేసినట్లు ఇండిగో ప్రతినిధి తెలిపారు. అయితే విమానంలో ప్రయాణికులు ఎంతమంది ఉన్నారో అనే విషయాన్ని వెల్లడించలేదు. అలాగే ఎందుకు సాంకేతిక లోపం తలెత్తిందో కూడా చెప్పలేదు.

ఇటీవల అహ్మదాబాద్ విమానం ప్రమాదం తర్వాత పలు విమానాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయి. దీంతో విమానాలను దారి మళ్లించి అత్యవసరంగా ల్యాండ్ చేశారు. తాజాగా జూన్ 15న ఉత్తర్‌ప్రదేశ్‌లోని ఘజియాబాద్ నుంచి బంగాల్లోని కోల్‌కతాకు వెళ్లాల్సిన విమానంలో సాంకేతిక లోపం తలెత్తింది. దీన్ని వెంటనే గుర్తించిన సంస్థ అప్రమత్తమై ప్రయాణాన్ని నిలిపివేసింది. దీంతో రన్వేపైనే విమానం ఉండాల్సి వచ్చింది. ప్రయాణం ఆలస్యమవుతుందని తెలిపి, ప్రయాణికులకు రీషెడ్యూల్ లేదా రీఫండ్ చేస్తామని ఎయిరిండియా సంస్థ వెల్లడించింది.

ఇక అహ్మదాబాద్ ఘటనపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. ఇంధన సరఫరా నియంత్రించే రెండు ఫ్యూయల్ స్విచ్‌లు ఆఫ్ అయినట్లు నివేదికలో పేర్కొంది. దీంతో ఎయిర్‌ఇండియా సంస్థ తమ బోయింగ్ 787-8 విమానాల్లో ఇంధన స్విచ్‌ల తనిఖీలు నిర్వహించింది. అవిమానయాన నియంత్రణ సంస్థ డీజీసీఏ ఇచ్చిన ఆదేశాల మేరకు తనిఖీలు నిర్వహించిన ఎయిర్‌ఇండియా అన్నీ సజావుగానే ఉన్నట్లు ఎలాంటి లోపం లేదని వెల్లడించింది.

# పవన్ మాటిస్తే కేంద్రమైనా దిగిరావాల్సిందే..! ఇదే సాక్ష్యం..!




అమరావతి, పలనాడు జ్యోతి : రాష్ట్రంలో కూటమి సర్కార్ లో ప్రధాన భాగస్వామిగా ఉంటూనే ప్రజలకు తాను ఇచ్చిన హామీల్ని నిలబెట్టుకోవడంలో మాత్రం డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఎక్కడా వెనక్కి తగ్గడం లేదు. ముఖ్యంగా తనను తొలిసారి గెలిపించి అసెంబ్లీకి పంపిన పిఠాపురం నియోజకవర్గం విషయంలో అయితే అస్సలు రాజీపడటం లేదు. ఇదే క్రమంలో పవన్ కళ్యాణ్ పిఠాపురం పరిధిలోకి వచ్చే ఏ గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.

ఏపీలో గత ఎన్నికల సమయంలో తాను పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం పరిధిలోకి వచ్చే ఉప్పాడ గ్రామం వద్ద తీర ప్రాంతం భారీగా కోతకు గురవుతున్న విషయం పవన్ కళ్యాణ్ దృష్టికి వచ్చింది. దీంతో తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి తీర ప్రాంతం కోతకు గురి కాకుండా కాపాడతామంటూ పవన్ హామీ ఇచ్చారు. ఈ మేరకు కేంద్రం వద్దకు ఇక్కడ తీర ప్రాంత రక్షిత గోడ కట్టాలని ప్రతిపాదనలు తయారు చేయించి పంపారు.

ఉప్పాడ వద్ద తీర ప్రాంతం కోతకు గురవుతుండటంతో ఈ గ్రామ ప్రజల ఇళు సముద్రంలో కలిసి పోతున్నాయి. అంతే కాదు సముద్రం ఎప్పుడు వచ్చి తమ ఇళ్లను ముంచేస్తుందో, తనలో కలిపేసుకుంటుందో తెలియక ఇక్కడి మత్సకారులకు నిద్రపట్టడం లేదు. ఈ సమస్యను గమనించిన పవన్ కళ్యాణ్ కేంద్రానికి ఉప్పాడ వద్ద రక్షణ గోడ నిర్మాణం కోసం రూ.323 కోట్లు కేటాయించాలని ప్రతిపాదనలు పంపారు. ఈ మేరకు పవన్ కళ్యాణ్ పంపిన విజ్ఞప్తికి కేంద్రం కూడా సానుకూలంగా స్పందించింది.


తాజాగా పవన్ కళ్యాణ్ పంపిన ఉప్పాడ రక్షిత గోడ నిర్మాణానికి అవసరమైన రూ.323 కోట్ల నిదుల కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు జనసేన పార్టీ తన ఎక్స్ హ్యాండిల్ ఈ విషయాన్ని సంతోషంగా షేర్ చేసింది. కేంద్రం ఇచ్చే నిధులతో ఉప్పాడ వద్ద రక్షిత గోడ నిర్మాణం జరిగితే ఇక అక్కడ గ్రామానికి సముద్ర ముప్పు తొలగిపోతుంది. ముఖ్యంగా తుఫానులు వచ్చినప్పుడు, సముద్ర ఆటుపోట్లకు సైతం తీరం కోతకు గురికాకుండా ఉంటుందని అంచనా వేస్తున్నారు.

# వీధి వ్యాపారాలకు కొత్త లైసెన్స్‌లు ఆపండి : హైకోర్టు ఉత్తర్వులు




అమరావతి :పలనాడు జ్యోతి: మున్సిపాలిటీలు, మున్సిపల్ కార్పొరేషన్ల పరిధిలో వీధి వ్యాపారులకు కొత్తగా లైసెన్స్ ఇవ్వొద్దని రాష్ట్రానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. వీధి వ్యాపారుల జీవనోపాధి రక్షణ, విక్రయాల నియంత్రణ చట్టానికి లోబడి వ్యాపార నిర్వహణకు జోన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలంది. దీనిపై ప్రణాళిక సిద్ధం చేసేంత వరకు వీధి వ్యాపారులకు కొత్త లైసెన్సులు ఇవ్వొద్దని పేర్కొంది. వీధి వ్యాపారులకు అనుమతులిస్తే నగరాలు మురికివాడలుగా మారుతాయని వ్యాఖ్యానించింది. వీధి వ్యాపారుల జీవనోపాధి కీలకమైనప్పటికీ ఆ ప్రాంత ప్రజలకు ఇబ్బంది ఉండకూడదని చెప్పింది. ఇరుకు రహదారుల ద్వారా అంబులెన్స్, అగ్రిమాపక వాహనాలు వెళ్లలేవని చెప్పింది. రోడ్లను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహించడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వీధి వ్యాపారుల వెనుక వ్యవస్థీకృత దళారులు పాత్రను కొట్టివేయలేమంది. అనుమతులకు ముందు సదరు ప్రాంత వీధి వ్యాపారానికి అనువైనదో కాదో అధికారులు పరిశీలన చేయాలని చీఫ్ జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, జస్టిస్ చీమలపాటి రవితో కూడిన డివిజన్ బెంచ్ బుధవారం ఆదేశాలు జారీ చేసింది. విజయవాడలోని బీసెంట్ రోడ్డును వీధి వ్యాపారులు ఆక్రమించడం వల్ల ప్రజలకు ఇబ్బందిగా ఉందంటూ బీసెంట్ రోడ్ బిల్డింగ్ ఓనర్ల సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎం వెంకట విజయప్రసాద్ వేసిన ప్రజాహిత వ్యాజ్యంపై తదుపరి విచారణను ఆగస్టు 13కు వాయిదా వేసింది. ఇదే తరహాలో మరోవైపు విశాఖపట్నం పాతజైలు రోడ్డులో జివిఎంసి అనుమతులు లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తున్నారంటూ జనసేన కార్పొరేటర్ పివిఎల్ఎన్ మూర్తి మరో పిల్ వేశారు. ట్రాఫిక్ పోలీసులు, వివిఎంసి అధికారుల మధ్య ఇప్పటికే చర్చలు జరిగాయని, నివేదిక అందజేస్తామని జివిఎంసి న్యాయవాది తెలిపారు.

# ప్రియాంక గాంధీ భర్తపై ఈడీ ఛార్జిషీట్



న్యూఢిల్లీ, పలనాడు జ్యోతి : షికోపూర్ భూముల వ్యవహారానికి సంబంధించిన కేసులో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ భర్త రాబర్ట్ వాద్రా ప్రియాంక గాంధీ భర్తపై ఈడీ ఛార్జిషీట్పై) ఈడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయనను పలుమార్లు ఈడీ విచారణకు పిలిచి ప్రశ్నించింది. ఈడీ తెలిపిన వివరాల ప్రకారం, వాద్రాకు చెందిన కంపెనీ 2008లో గురుగ్రామ్‌లోని షికోపూర్‌లో 3.5 ఎకరాల స్థలాన్ని ఓంకారేశ్వర్ ప్రాపర్టీ నుంచి కొనుగోలు చేసింది.

డీల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు

దీని విలువ రూ. 7.5 కోట్లు. ఆ తర్వాత వాద్రా కంపెనీ ఆ భూమిని రియల్ ఎస్టేట్ కంపెనీ డీఎల్ఎఫ్‌కు రూ. 58 కోట్లకు విక్రయించింది. ఈ డీల్‌పై మనీలాండరింగ్ ఆరోపణలు వచ్చాయి. దీంతో ఈడీ విచారణ జరుగుతోంది. ఈ కేసుకు సంబంధించి 2018లో రాబర్ట్ వాద్రాపై ఎఫ్ఐఆర్ నమోదైంది. వాద్రాతో పాటు నాటి హర్యానా ముఖ్యమంత్రి భూపేందర్ సింగ్ హుడా, రియాల్టీ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును ఇందులో ప్రస్తావించారు. ఇందులో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి .

# రాజధాని రెండవ దశ భూసమీకరణకు నిధులు ఎలా?



అమరావతి బ్యూరో : అమరావతి రాజధాని నిర్మాణంలో భాగంగా ప్రకటించిన రెండవ దశ భూ సమీకరణకు నిధుల సర్దుబాటు ఎలా అన్న అంశం ప్రభుత్వ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. రెండోదశలో 20,496 ఎకరాలు సమీకరించేందుకు సిఆర్‌డిఏ అథారిటీ ఆమోదం తెలిపినా ఆ ప్రక్రియ ప్రారంభం కాకపోవడాకి నిదుల ప్రధాన కారణమని తెలిసింది. ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి వద్ద జరిగిన సమావేశంలోనూ ఈ విషయంపైనే ప్రధానంగా చర్చ జరిగినట్లు సమాచారం. గతంలో ఉన్న 217 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో అభివృద్ధి చేసేందుకుగానీ, ఆమోదించిన పనులు పూర్తి చేసేందుకుగానీ కనీసం రూ.64 వేల కోట్లు ఖర్చవుతాయని లెక్కలు వేశారు. రూ.42 వేల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచారు. రూ.20,400 కోట్ల విలువైన పనులు అప్పగించారు. ఇందులోనూ ప్రపంచబ్యాంకు నుండి రూ.15 వేలకోట్లు, హడ్కో, జర్మనీ బ్యాంకుల నుండి మరికొంత మొత్తాన్ని తీసుకుంటున్నారు. ఇవన్నీ కూడా తిరిగి చెలించాల్సిన అప్పులే. మరోవైపు నెలవారీ నిర్వహణ కోసం ఆర్‌బిఐ నుండి ఇతర ఆర్థిక సంస్థల నిధులు సేకరిస్తున్నారు. ఈ నేపథ్యంలో కొత్తగా చేపట్టబోయే సమీకరణకు నిధులను సర్దుబాటు చేయడం కీలకంగా మారింది. పూలింగుకు వెళితే అక్కడ మూడేళ్లలో అభివృద్ధి చేసి ప్లాట్లు తిరిగి ఇవ్వాల్సి ఉంటుంది. ప్రస్తుత రాజధాని మాస్టర్‌ప్లానును అక్కడ కూడా అమలు చేయాలి. అంటే ఎకరానికి రూ.1.25 కోట్లు చొప్పున ఎంతకాదన్నా కనీసం రూ.25 వేల కోట్ల నుండి రూ.30 వేల కోట్ల రూపాయలు అభివృద్ధికే కావాల్సి ఉంటుంది. ఇంత పెద్దమొత్తం ఎక్కడ నుండి సేకరించాలనే ఆలోచన ప్రభుత్వంలో మొదలైంది.

ఆర్థిక సంస్థల నుండి సేకరణ కష్టమే

దేశవాళీగా ఎక్కువ అప్పులిచ్చే హడ్కో నుండి ఇప్పటికే రూ.11 వేలకోట్లకుపైనే సిఆర్‌డిఏ తీసుకుంది. బ్యాంకర్ల కన్సార్టియం నుండి కూడా తొలిదశ పూలింగు సమయంలోనే అప్పు తీసుకున్నారు. ఆ మొత్తాన్ని మొత్తాన్ని తిరిగి చెల్లిస్తేనే కొత్తగా అప్పు ఇచ్చేందుకు అవకాశం ఉంటుంది. గత ఐదేళ్లలో బ్యాంకర్ల కన్సార్టియంకు చెల్లించాల్సిన వాయిదాలూ చెల్లించకపోవడంతో వారు కూడా సిఆర్‌డిఏకు నోటీసులు పంపించారు.

వేరే ఆర్థిక సంస్థల నుండి తీసుకొన్న డబ్బుతో వాయిదాలు చెల్లించారు. కొంత అప్పు తీరింది. అయినా కొత్తగా భారీ మొత్తంలో రుణాలు ఇచ్చే అవకాశం లేదని అంటున్నారు. గతంలో తీసుకున్న 217 చదరపు కిలోమీటర్ల రాజధాని చుట్టూ ఇన్నర్ రింగురోడ్డు, అవుటర్‌రింగురోడ్లు నిర్మించి అక్కడ వ్యాపారాభివృద్ధి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహిస్తే ఆర్థికంగా నిధులు సమకూరుతాయని దాని ద్వారా ఆర్థికంగా ఒడ్డున పడొచ్చని, ఈ లోపు అమరావతి భూములకు ధరలొస్తే అమ్మి అప్పులు తీర్చొచ్చని ప్రభుత్వం లెక్కలు గట్టింది. స్విస్‌ఛాలెంజ్ పద్దతిలో మందడం తాళ్లాయపాలెం వద్ద 1,850 ఎకరాల్లో సీడ్ క్యాపిటల్ నిర్మించడం ద్వారా భూములకు విలువ పెరుగుతుందని అంచనా వేశారు. అదీ జరగలేదు. 2019లో ప్రభుత్వం మారడంతో పనులు నిలిచిపోవడంతో పాటు భూముల విలువలు భారీగా పడిపోయాయి, విలువ పెరగాలంటే రాజధానిలో నిర్మాణాలు చేపట్టాలి. ఈ నేపథ్యంలో సిఎం ఢిల్లీ పర్యటన నుండి తిరిగివచ్చిన తరువాతే ఆర్థిక పరిస్థితిపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

# జగన్ వ్యాఖ్యలపై పోలీసు అధికారుల సంఘం ఫైర్



అమరావతి, పలనాడు జ్యోతి : పోలీసులను ఉద్దేశించి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై పోలీసు అధికారుల సంఘం ప్రతినిధులు ఫైర్ అయ్యారు. జగన్ వ్యాఖ్యలను ఏపీ పోలీసు అధికారులు సంఘం అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు తీవ్రంగా ఖండించారు. ప్రతీ అంశంలో పోలీసులపై విమర్శలు చేయడం పరిపాటిగా మారిందన్నారు. వైసీపీ నాయకులను అరెస్టు చేసేందుకు పోలీసు వ్యవస్థ ఉందన్నారు. తనకు రక్షణ కల్పించకుండా కుట్రలు చేస్తున్నారని సీఎంగా పని చేసిన వ్యక్తి మాట్లాడటం సబబు కాదని విమర్శించారు. చట్టానికి ఎవరూ అతీతులు కాదని తెలుసుకోవాలని ఆయన హితవుపలికారు.

డీజీపీని టార్గెట్ చేయడం ఏంటి..

వైసీపీ ప్రభుత్వంలో కూడా తాము చట్ట విరుద్ధంగా వ్యవహరించిన వారిపై కేసులు పెట్టామని.. అరెస్ట్‌లు చేశామన్నారు. పోలీసులను వీఆర్‌లో పెట్టడం అనేది గత ప్రభుత్వంలో చేశారని మండిపడ్డారు. ఆరోపణలు వచ్చిన అధికారులపై చర్యలు సహజమని చెప్పుకొచ్చారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఎంత మంది పోలీసులను పక్కన పెట్టారో గుర్తు చేసుకోవాలన్నారు. ఎమ్మెల్యేలు, మంత్రులకు పోలీసులు వాటాలు పంచుతున్నారని చెప్పడం దుర్మార్గమని ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఐజీ స్థాయి అధికారిని డాన్ అని చెప్పడం సరికాదన్నారు. పోలీసు వ్యవస్థను నడిపే డీజీపీని టార్గెట్ చేయడం ఏమిటని ప్రశ్నించారు. ఆయన సారధ్యంలో రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపులో ఉన్నాయని తెలిపారు. ఎక్కడో ఒకచోట పోలీసు శాఖలో కొన్ని లోపాలు ఉండొచ్చని, పొరబాట్లు జరిగి ఉండవచ్చున్నారు. అలా అని పోలీసులు మొత్తాన్ని కించ పరిచేలా మాట్లాడటం సరికాదని శ్రీనివాసరావు వ్యాఖ్యలు చేశారు.

చట్ట ప్రకారమే అన్నీ కూడా..

పోలీసులు ఎప్పుడూ ఏ ఒక్కరికో కొమ్ము కాయరని స్పష్టం చేశారు. ఏ ప్రభుత్వం ఉన్నా చట్ట ప్రకారం తాము పని చేస్తామని వెల్లడించారు. పోలీసుల వల్ల ఇబ్బంది కలిగితే న్యాయ స్థానాల ద్వారా చర్యలు తీసుకోవచ్చున్నారు. రాజకీయాలకు పోలీసు వ్యవస్థ పరువు తీయవద్దని కోరారు. నిబంధనలు ప్రకారం జగన్ మోహన్ రెడ్డికి భద్రత కల్పిస్తున్నారని తెలిపారు. సిద్ధార్థ కౌశిల్ సొంత కారణాలతో రాజీనామా చేశారని చెప్పారు. ఆ అంశాన్ని డీజీపీకి, ప్రభుత్వానికి ఆపాదించి అబద్దాలు ప్రచారం చేశారని మండిపడ్డారు. వైసీపీ ప్రభుత్వంలోనూ తాను రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నానని.. ఇప్పుడు కూడా రాష్ట్ర అధ్యక్షుడిగా కొనసాగుతున్నట్లు తెలిపారు.

తప్పు చేస్తే ఊచలు లెక్క పెట్టాల్సిందే..

'మా పోలీసు వ్యవస్థను ఎవరు కించపరిచినా మేము ఇలాగే స్పందిస్తాం. మాకు రావాల్సిన బకాయిలపై ప్రభుత్వానికి వినతులు అందజేస్తున్నాం. ప్రతీ వివాదంలో పోలీసులపై విమర్శలు చేయడం కామన్‌గా మారింది. ఈ విధానం కరెక్ట్ కాదు, మా మనోభావాలను దెబ్బతీసేలా ఎవరూ మాట్లాడవద్దు. పోలీసులకు ప్రత్యేక పీఆర్సీ ఇవ్వాలని నాడు జగన్‌ను, నేడు చంద్రబాబును కోరాం. చట్టానికి ఎవరూ చుట్టం కాదు.. తప్పు చేస్తే ఎవరైనా కటకటాలు లెక్క పెట్టాల్సిందే. కొన్ని సినిమాల్లో పోలీసులను విలన్‌లుగా చూపుతున్నారు. ఇటువంటి సన్నివేశాలపై సెన్సార్ బోర్డ్‌కు లేఖ రాశాం. ఈసారి న్యాయస్థానాల్లో కేసులు వేయాలని నిర్ణయించాం' అని ఏపీ పోలీసు అధికారులు సంఘం అధ్యక్షులు జనకుల శ్రీనివాసరావు పేర్కొన్నారు.

ఎడిటర్ : రామిసెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శుక్రవారం.18.07.2025

# విహెచ్ టి ప్లాంటును పునరుద్ధరిస్తాం - రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ మాలేపాటి



దగదర్తి పలనాడు జ్యోతి కృష్ణాజిల్లా, నూజివీడులోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ పరిశ్రమల అభివృద్ధి సంస్థ సమగ్ర ప్యాక్ మరియు ఆవిరి ఉష్ణ సముదాయ కేంద్రాన్ని రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు ఆగ్రో అధికారులైన శ్రీనివాస్, రామ్ బాలాజీలతో కలిసి సందర్శించడం జరిగింది గత వైసిపి ప్రభుత్వంలో ఈ విహెచ్ టి ప్లాంటును ఉపయోగించకుండా నిర్వీర్యం చేసి, రైతులకు అన్యాయం చేయడం జరిగింది ప్రస్తుతం ఈ ప్లాంట్ పై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని దీనిని పూర్వ వైభవాన్ని తీసుకొస్తామని చైర్మన్ మాలేపాటి సుబ్బానాయుడు తెలియజేశారుఈ ప్లాంట్ ను ఆధునీకరించి కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు శుద్ధి చేసి అన్నీ రాష్ట్రాలకు మరియు దేశాలకు ఎగుమతి చేస్తూ.. 500 మందికి పైగా ఉద్యోగ అవకాశాలను, వేలమంది రైతులకు జీవనోపాధిని పెంపొందిస్తామని తెలిపారు త్వరితగతిన ఈ ప్లాంట్ కు పూర్వవైభవాన్ని తీసుకొస్తామని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది

# డాక్టర్ రహిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం



పల్నాడుజ్యోతి : జూలై 17, ములుగుజిల్లా వాజేడు మండలం కృష్ణాపురం గ్రామపంచాయతీ పరిధిలోని కడేకల్ గ్రామంలో డాక్టర్ రహిల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్యశిబిరంనిర్వహించడం జరిగింది వైరల్ విష జ్వరాలు ఉన్నవారికి మలేరియా నిర్ధారణ పరీక్ష నిర్వహించడం జరిగింది గ్రామంలో ఉన్న వారందరికీ దోమతెరలు వాడమని చెప్పడంగ్రామంలో ఉన్న ప్రతి ఇంటింటికి జ్వరాల సర్వే నిర్వహించడం జరిగింది దోమలు పుట్టకుండా కుట్టకుండా చూసుకోవాలని తగు జాగ్రత్తలు తీసుకోవాలనిదోమలను ఆరికడితేనే ఆరోగ్యంగా ఉంటామని ప్రతి ఇంటికి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించడం జరిగింది కాచి చల్లార్చిన నీటిని తాగాలని సీజనల్ వ్యాధుల పట్ల ప్రముత్తంగా ఉండాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ రాహిల్ హెల్త్ అసిస్టెంట్ శ్రీను తిరుపతి మరియు ఆశా కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# జిల్లా పశుగణాభివృద్ధి సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి





నెల్లూరు పలనాడు జ్యోతి శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు పట్టణంలో గురువారం జరిగిన జిల్లా పశుగణాభివృద్ధి సంఘం సర్వసభ్య సమావేశంలో లినెల్లూరు విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డిమాట్లాడుతూ సమావేశానికి హాజరైన కార్యనిర్వాహక సభ్యులు, సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంఘం పశురైతుల అభివృద్ధికి చేపడుతున్న చర్యలు ప్రశంసనీయమని విజయ డెయిరి చైర్మన్ కొండ్రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో విజయ డెయిరి మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణ మోహన్, విజయ డెయిరీ డైరెక్టర్ భవానిశంకర్ రెడ్డి, జిల్లా పశుగణాభివృద్ధి సంఘం కార్యనిర్వాహక సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# కాలువను పరిశీలించిన కండ్లగుంట మధుబాబు నాయుడు



కావలి పలనాడు జ్యోతి కావలి కాలువ ఉప కాలువ ఎస్ వి పి ఎం మెజర్ ఆయకట్టు రెండవ పంటకు చివరి ఆయకట్టుకు నీరు వచ్చు టుకు అడ్డంకులు ను తొలగిస్తున్న కొండ బిట్ర గుంట రైతులు వచ్చు నీటిని పరిశీలన చేస్తున్న మాజీ సోమశిల ప్రాజెక్టు చైర్మన్ కావలి కాలువ చైర్మన్ కండ్ల గుంట.మదు బాబు నాయుడు ఈ సందర్భముగా మాట్లాడుతూ ఎమ్మెల్యే కావ్య కృష్ణా రెడ్డి ఆదేశం లతో బాగా ఎండలు కాలువ చివరి ఆయకట్టుకు నీరు సరిగా అందడం లేదని రైతులు తెలియ చేసిన పిమ్మట చివరి వరకు నీరు అందించాలని పరిశీలన చేస్తున్నాము కాలువ లో ఉన్న అడ్డంకులు ను రైతు నాయకుడు రాయి. చిన్న ఎస్విపియం 2 అధ్యక్షుడు యాన్నబత్తిన..శీనయ్య ఆధ్వర్యం లో తొలగించు కొంటూ నీటిని తీసుకొని వెళ్ళడం జరుతున్నది. ఈ కార్యక్రమంలో ఏయి లు ఎస్ వి పి యం 1 2 మాధవ రావు వెంకటేష్ నాగార్జున రైతులు పాల్గొన్నారు

# రాజ్యసభ సభ్యులు బీద మస్తానావును కలిసిన ఉత్తరాంధ్ర బీసీ నాయకులు



నెల్లూరు పలనాడు జ్యోతి విజయవాడలో పారిశ్రామికవేత్త రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు ని ఉత్తరాంధ్ర బీసీ నాయకులు గోంప అప్పారావు ,కాయితి వెంకటరమణ ,పానిల ప్రసాద్,వంజరాపు రాజు ,ముద్దాడ రాజశేఖర్ ,జామి అనిల్ తదితరులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# శ్యామ్ మరణం బాధాకరం బుర్రా.మధుసూదన్ యాదవ్



నెల్లూరు పలనాడు జ్యోతి సామాజిక న్యాయ ఉద్యమకారుడు దండోరా పోరాట యోధుడు బహుజనుల ఐక్యతను బలంగా కాంక్షించినవాడు సూరపోగు. శ్యామ్ మరణం భాధాకరం అని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. ఆయన మృతి దళిత బడుగు బలహీన వర్గాల ప్రజలకే కాకుండా ప్రజాస్వామ్యం కాంక్షించే వర్గాలకు కూడా తీరని లోటు అని ఆయన అన్నారు. ఆదిఆంధ్ర కాలనీలో శ్యామ్ స్వగృహములో ఆయన పార్థీవ దేహాన్ని సందర్శించి అశృనివాళి అర్పించారు. ఆ భగవంతుడు శ్యామ్ ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన విడిచి వెళ్లిన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బుర్రామధుసూదన్ యాదవ్ తోపాటు షేక్ రఫీ, గణేశం గంగిరెడ్డి,ముప్పవరపు కిషోర్, ఎరమాల.నాగభూషణం,రేణమాల అయ్యన్న,ఉచ్చులూరి.రవీంద్ర, కానాల.ప్రసాదు,షేక్.బికారి,రేణమాల మహేశ్వరరావు, సూరపోగు రాజశేఖర్ తదితరులు నివాళులు అర్పించిన వారిలో ఉన్నారు.

# డాక్టర్ రామస్వామి కుమారుడిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే



కావలి పలనాడు జ్యోతి కావలి పట్టణానికి చెందిన డాక్టర్ రామస్వామి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ మంచికంటి రామస్వామి కుమారుడు వెంకట సౌరవ్ వివాహ నలుగు కార్యక్రమం కావలి పట్టణంలోని వారి నివాసంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వరుడును ఆశీర్వదించారు.

# కావలి పట్టణంలో సుపరిపాలనలో తొలి అడుగు





కావలి పలనాడు జ్యో – కార్యక్రమంలో పాల్గొన్న కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా గురువారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి కావలి పట్టణం ముసునూరులోని 15, 16 వార్డుల లోని 121వ బూత్ లో పర్యటించారు. వార్డులోని ఇంటింటికీ వెళ్లి ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వివరాలను మై టీడీపీ యాప్‌లో అప్ లోడ్ చేసి వారితో సెల్ఫీ దిగారు. కరపత్రాలు అందచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న, అమలు చేయబోయే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజలు చాలా ప్రశాంతంగా ఉన్నారని, సత్వరం సమస్యలు పరిష్కారం అవుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో మంత్రి నారా లోకేష్ సూచనలతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో సామాన్య కార్యకర్త నుండి ముఖ్యమంత్రి వరకు ప్రతి ఒక్కరూ ఇంటింటికీ వెళ్లి సమస్యలు తెలుసుకోవడం జరుగుతుందని, సమస్యల సత్వర పరిష్కారం కోసం కృషి చేయడం జరుగుతుందని, అందుకే ఇది మంచి ప్రభుత్వమని, ప్రజల ప్రభుత్వం అని అన్నారు. ప్రజలకు ఏం కావాలో వారి ఆలోచనలకు తగ్గట్టుగా పనులు చేయడం జరుగుతోందన్నారు. అర్హులకు సమయానికి ఎన్టీఆర్ భరోసా అందుతోందని, ఇటీవల విద్యార్థులకు తల్లికి వందనం డబ్బులు అందాయని, త్వరలోనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ ప్రారంభం కాబోతోందన్నారు. వీటితో పాటు మరిన్ని సంక్షేమ పథకాలు త్వరలో ప్రారంభమవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో కావలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, ప్రధాన కార్యదర్శి జ్యోతి బాబురావు, గుంటుపల్లి రాజ్ కుమార్ చౌదరి, క్లస్టర్ ఇంచార్జి తిరివీధి ప్రసాద్, యూనిట్ ఇంచార్జిలు, బూత్ కన్వీనర్లు, కేఎస్ఎస్ సభ్యులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమం





నెల్లూరు పల నాడు జ్యోతి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కందుకూరు పట్టణం మరియు కందుకూరు మండలం "బాబు షూరిటీ మోసం గ్యారంటీ రీకాలింగ్ మేనిఫెస్టో " కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంకు ముఖ్య అధితిగా హాజరైన మాజీ శాసనసభ్యులు కందుకూరు నియోజకవర్గ వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మేనిఫెస్టో అబద్ధాలపుట్ట అని అన్నారు. బాబు మోసాలను ప్రతి ఇంటికి తెలియజేయాలని ఆ కుటుంబం ఎంత లబ్ధి కొల్పోయిందో తెలియజేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అచ్చంపేట సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్





అచ్చంపేట పలనాడు జ్యోతి పల్నాడు జిల్లా అచ్చంపేట మండల కేంద్రంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం అందించిన సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించిన ఎమ్మెల్యే.రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వం అమలు చేయనున్న కార్యక్రమాలను ప్రజలకు స్పష్టంగా వివరించిన ఎమ్మెల్యే. సంవత్సరకాలంలోనియోజకవర్గంలో 85కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేశామన్న ఎమ్మెల్యే.

వైసిపి పాలనలో పూర్తిగా నిర్లక్ష్యానికి గురైన రోడ్లను కొత్తగావేశామన్నఎమ్మెల్యే.భాష్యం ప్రవీణ్ అచ్చంపేట మండలం లోనితెలుగుదేశంనాయకులు జనసేన బిజెపి కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి లక్ష్మీపురం వాసికి 56,441 ఆర్థిక భరోసా సాయం అందించారు.



ఎటపాక జూలై 17 (పలనాడు జ్యోతి) ఎమ్మెల్యే మిర్యాల శిరీష భాస్కర్కి ధన్యవాదాలు తెలియజేసిన తెలుగుదేశం పార్టీ లక్ష్మి పురం పంచాయతీ కమిటీ ఎటపాక మండలం లక్ష్మీపురం గ్రామంలో బూర శ్రీహరి అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేసుకోవడం జరిగింది చాలా ఖర్చుతో కూడిన వైద్యాన్ని అందించడం జరిగింది ఆర్థికంగా మా కుటుంబాన్ని ఆదుకోవాలని లక్ష్మీపురం తెలుగుదేశం పార్టీ పంచాయతీ కమిటీని కోరగా కణితి మధు స్థానిక ఎమ్మెల్యే గౌరవ మిరియాల శిరీష భాస్కర్ ఈ విషయాన్ని తెలియ జేస్తామని చెప్పడం జరిగింది అందులో భాగంగా ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్ళటమే వేను వెంటనే స్పందించి ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం అందిస్తానని హామీ ఇచ్చి ఉన్నారు అందులో భాగంగా వారి కుటుంబానికి 56,441 రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందించడం జరిగింది బూర శ్రీహరి మాట్లాడుతూ మా కుటుంబానికి హార్థిక భరోసాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి సహాయం అందించినందుకు గౌరవ ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి భాస్కర్ ఎల్లప్పుడూ రుణపడి ఉంటామని ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో లక్ష్మీపురం పార్టీ నాయకులు, ఉండేటి వెంకన్న, ఉండేటి రమేష్, తలారి కాంతారావు, వాసం శెట్టి రామకృష్ణ. బాదావత్ స్వామి గుగులోత్ శీను తదితరులు పాల్గొన్నారు

# ప్రతి ఎకరాకు సాగునీరు : ఎంఎల్ఏ సత్యప్రభ



ఏలేశ్వరం (కాకినాడ) :పలనాడు జ్యోతి: తిమ్మరాజు చెరువు ఆయకట్టు కింద సాగవుతున్న ప్రతి ఎకరాకు పుష్కలంగా సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. ఈ మేరకు ఆమె గురువారం ఏలేరు రిజర్వాయర్ నుండి తిమ్మరాజు చెరువుకు 25 క్యూసెక్కుల నీటి విడుదల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తిమ్మరాజు చెరువు ఆయకట్టు కింద 6 వేల ఎకరాలు భూమి సాగులో ఉందన్నారు. చివరి భూములకు సైతం నీరు అందించేలా పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ద్వారా ఏలేరు రిజర్వాయర్ కు గోదావరి జలాలు తరలించి భవిష్యత్తులో తిమ్మరాజు చెరువుకు 50 క్యూసెక్కుల నీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఏలేరు డి సి డైరెక్టర్ ఎస్ జి వి సుబ్బరాజు, నీటి సంఘం అధ్యక్షుడు సామంతుల కిషోర్, పి ఎ సి ఎస్ అధ్యక్షుడు పెంటకోట మోహన్, కూటమి నాయకులు మేడిశెట్టి బాబి, జ్యోతుల పెదబాబు, అలమండ చలమయ్య, బొదిరెడ్డి గోపి, మూది నారాయణస్వామి, యండగుండి నాగబాబు, కోణాల వెంకటరమణ, పెంద్ర శ్రీను, సూతి వీర ప్రభాకర్, చందువోలు రాజా, పలివెల శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

# హంద్రీనీవా కాలువలకు సాగు నీటి విడుదల



దేవనకొండ:పలనాడు జ్యోతి: వందికోన రిజర్వాయర్ నుంచి హంద్రీనీవా కుడి, ఎడమ కాలువలకు సాగునీరు గురువారం జిల్లా టిడిపి ఉ పాధ్యక్షులు సాంబశివ రెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామానాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోద్ కుమార్ రెడ్డి, దేవనకొండ మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ ఆదేశాల మేరకు ఖరీఫ్ సీజన్లో పంటలు వేసుకుని గత నెల రోజులు పైగా వర్షాలు పడకపోవడంతో పంటలు వాడు ముఖం పట్టడంతో పంటల రక్షణ కోసం వందికోన రిజర్వాయర్ నుండి హంద్రీనీవా కాలువలకు నీటిని విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ నీటిని విడుదల చేయడం పట్ల రైతుల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ టిడిపి మండల కన్వీనర్ కడవల సుధాకర్, హంద్రీనీవా ఇంజనీర్లు మల్లికార్జున, మౌనిక కన్యాకుమారి, మండల టిడిపి నాయకులు ఉచ్చిరప్ప, రామారావు నాయుడు, మల్లికార్జున గౌడ్ ,గిడ్డయ్య గౌడ్, నాగరాజు గౌడ్, రాజుగోపాల్ గౌడ్, చుట్టపక్కల గ్రామాల రైతులు పాల్గొన్నారు

RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక


# ప్రజా సమస్యల పరిష్కారం కోసం రేపు చీఫ్ విప్ జీవీ ప్రజాదర్బార్




వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వినుకొండ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికై శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ కార్యాలయం0 లో 'ప్రజాదర్బార్' నిర్వహిస్తున్నట్లు కార్యాలయ వర్గాలు గురువారం ఒక ప్రకటనలో తెలిపాయి. ప్రజా దర్బార్ కు ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ముఖ్య అతిధులుగా హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తారని వెల్లడించారు. ఈ సందర్భంగా సమస్యలు ఉన్నవారు నేరుగా చీఫ్ విప్ జీవీని కలసి సమస్యలు వివరించవచ్చని ఆయన కార్యాలయం ప్రతినిధులు సూచించారు. వినుకొండ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని 5మండలాల నుంచి ప్రజలు ప్రజాదర్బార్ కు తరలివచ్చి ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరి వద్ద విజ్ఞాపన పత్రాలు చీఫ్ విప్ జీవి స్వయంగా స్వీకరించి సాధ్యమైనంత మేరకు తక్షణమే పరిష్కారాలు చూపిస్తారని పేర్కొన్నారు. మిగిలిన వాటికి వినతుల ద్వారా వచ్చే సమస్యలు ఇక్కడి నుంచే విభాగాల వారీగా విభజించి సంబంధిత శాఖలకు పంపి పరిష్కారానికి కృషి చేస్తారన్నారు.

# విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో 89వ అన్నదాన కార్యక్రమం



వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వినుకొండ:- విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో గురువారం సంఘ కార్యాలయం ఆవరణలో కీ.శే పుట్టం రాజు రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారుడు నారాయణ రావు, బేబీ సరోజిని దంపతులచే అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎస్టిఓ భువనగిరి శేష సాయి హాజరై అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా సంఘ సభ్యుల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని నేడు 89వ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జి నాగేంద్రుడు, గోపీచంద్, బిపిఎస్ సుందర్రావు, వైవి సుబ్బయ్య శర్మ, అవ్వారు కోటేశ్వరరావు, ఎం.వి. శర్మ, సుబ్రహ్మణ్యం, శంకర్రావు, దీక్షితులు, నాయక్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులకు దరఖాస్తులు చేసుకోవచ్చు: చీఫ్ విప్ జీవీ



వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ అర్హత ఉండి, అవకాశం కోసం ఎదురు చూస్తున్న వారంతా ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డుల కోసం దరాఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. నియోజకవర్గం మొత్తంలో ఎవరు ఇంటి స్థలాలు, కార్డులు కావాలన్నా వెంటనే గ్రామ, వార్డు సచివాలయాలకే వెళ్లి నేరుగా దరఖాస్తులు ఇవ్వాలని సూచించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు లేని పేదలు చాలామంది ఉన్నారని వారికి సెంటు సరిపోదని కనీసం 3 సెంట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఇప్పటికే నిర్ణయించారన్నారు. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇవ్వటం జరుగుతుందని, రానున్న రెండేళ్లలో ఇళ్ల స్థలాలు అర్హులకు విడతలవారీగా ప్రభుత్వం ఇవ్వని ఉందని దీనిలో భాగంగా ఇప్పుడు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం కొంత మందికి చొప్పున స్థలాలు ఇస్తూ వెళ్తామని వెల్లడించారు. ఈ మేరకు ఇళ్లస్థలాలు కావాల్సిన వారు గ్రామ, వార్డు సచివాల యాలకు వెళ్లి దరఖాస్తులు చేసుకోవాలన్నారు. సుపరిపాలనలో తొలి అడుగులో భాగంగా అనేక గ్రామాలకు వెళ్తున్న క్రమంలో కొంతమంది రేషన్ కార్డులు లేని వాళ్లు కూడా ఉన్నారని తమ దృష్టికి వచ్చిందని, గత ప్రభుత్వంలో అలా రేషన్ కార్డులు పొందలేక పోయిన వారంతా కార్డుల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. అర్హత ఉన్న వాళ్లందరికీ కొత్త రేషన్ కార్డులు, తర్వాత కొత్త పింఛన్లు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో ప్రపంచ యువ స్కిల్ డే కార్యక్రమం.






వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ వినుకొండ:- స్థానిక శ్రీమతి గంగినేని కళ్యాణి ప్రభుత్వ డిగ్రీ కాలేజీ లో గురువారం నెహ్రూ యువ కేంద్రం గుంటూరు వారి సహకారం తో నేచురల్ హెల్త్ కేర్ సెక్రటరీ యన్. భగవాన్ దాస్ ఆధ్వర్యంలో ప్రపంచ యువ స్కిల్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్ దాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థిని, విద్యార్థులు చదువుతో పాటు అదనపు స్కిల్స్ కూడ నేర్చుకోవాలని అందులో భాగంగా కంప్యూటర్ పరిజ్ఞానం, చిత్రాలేఖనం, ఆర్టిఫిషల్ ఇంటిలిజెంట్ కోర్సెస్, స్పోర్ట్స్ మొదలగున్నవి నేర్చుకోవాలన్నారు. ఇవి వారికీ భవిష్యత్తు లో ఎంతో ఉపయోగ పడుతుందన్నారు. ఈ కార్యక్రమం నకు రిసోర్స్ పర్సన్ గా ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు గజవల్లి సుబ్బయ్య హాజరయ్యారు. గజవల్లి వెంకటసుబ్బయ్య విద్యార్థుల ను ఉద్దేశించి మాట్లాడుతూ యువత ముఖ్యముగా మారుతున్న కాలానికి అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకొని ఉన్నత శిఖరాలు చేరుకోవాలని మరియు ఒక నిర్దేశిత లక్ష్యాన్ని పెట్టుకొని ఎలా సాధించాలి, కాలాన్ని ఎలా సద్వినియోగం చేసుకోవాలి కేవలం మార్కులే కాకుండా కమ్యూనికేషన్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, ఇంటర్వ్యూ స్కిల్స్ మీద అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కె.శ్రీనివాసరావు, జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు జి.కమలా రామ్, భాగవతుల రవికుమార్ ,డి. శివఫణింద్ర, మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డాక్టర్ అంజి రెడ్డి హాస్పిటల్స్ నరసరావుపేట వారిచే ఈ ఎస్ ఐ ఉచిత మెగా వైద్య శిబిరం







వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చీఫ్ విప్ మరియు వినుకొండ శాసనసభ్యులు జీవి ఆంజనేయులు ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ షేక్ దస్తగిరి సూచనలతో మున్సిపల్ కమిషనర్ సుభాష్ చంద్రబోస్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం నందు గల జాషువా కళాప్రాంగణంలో డాక్టర్ అంజి రెడ్డి హాస్పిటల్స్ నరసరావుపేట వారిచే ఈ ఎస్ ఐ ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది . ఈ మెడికల్ క్యాంపులో ఉచిత ఓపి మరియు ఉచిత బిపి, షుగర్, గుండె పరీక్షలు(ఈసీజీ) మొదలగునవి నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేయడం జరిగినది. ఈ అవకాశాన్ని మున్సిపల్ అవుట్ డోర్ సిబ్బంది అయిన ప్రజారోగ్య విభాగ0 (పారిశుధ్య కార్మికులు) మరియు

ఇంజినీరింగ్ సిబ్బంది మొదలైన వారు సద్వినియోగించుకొని వైద్య పరీక్షలు చేయించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ షకీల దస్తగిరి మేనేజర్ వెంకట్రావు శానిటరీ ఇన్స్పెక్టర్ ఇస్మాయిల్ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ములుగు (బిఆర్ఎస్) జిల్లా అధ్యక్షులు



పల్నాడుజ్యోతి : జూలై,17, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఇంచర్ల గ్రామానికి చెందిన మోర రజనీకాంత్ ప్రమాదవశాత్తుస్వర్గస్తులయ్యారని తెలుసుకున్న బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ రావు మోర రజనీకాంత్ పార్థివ దేహానికి పూలమాలవేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు అలాగే మోర రజనీకాంత్ ఆత్మకు శాంతిచేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ములుగు జిల్లా నియోజకవర్గ నాయకులు భూక్య జంపన్న,బిఆర్ఎస్ వెంకటాపూర్ మండల అధ్యక్షులు రమణ రెడ్డి,బిఆర్ఎస్ ములుగు మండల అధ్యక్షులు రమేష్ రెడ్డి,మాజీ డైరెక్టర్ వేల్పూరి సత్యం,ములుగు మండల ఉపాధ్యక్షులు కవ్వంపల్లి బాబు,బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వెల్లటూరు గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, ఆధ్వర్యంలో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం మన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు అదేశాల మేరకు మరియు ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ శాసనసభ్యులు జి. వి ఆంజనేయులు అదేశాల మేరకు పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరు లో సూపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దాసరి కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ అర్ధలపూడి వెంకటనారాయణ, మాజీ ఎం పి టి సి బొట్లగుంట నాగేశ్వరావు,వెల్లటూరు కో.యూనిట్ ఇంచార్జ్ వక్కలగడ్డ బాబురావు,పాతకోట మీరయ్య, మిరియంపల్లి బ్రహ్మయ్య, దారపనీయ్యని అంజయ్య, షేక్ మొగలాలి, మైనారిటీ కార్యదర్శి, లగడపాటి బ్రాహ్మయ్య మరియు దాసరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి నల్లపరెడ్డి పరామర్శించి సంఘీభావం తెలిపిన - ఆంజనేయ పురం ప్రజలు



విడవలూరు (పలనాడు జ్యోతి) జూలై 17 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం ఆంజనేయ పురం గ్రామం ఇటీవల మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి పై వేమిరెడ్డి దంపతుల ముఖ్య అనుచరులు తెలుగుదేశం పార్టీ గూండాలు చేసిన దాడిలో నల్లపరెడ్డి ఇల్లు మొత్తం ధ్వంసం అవడంతో విడవలూరు మండలం లోని ఆంజనేయ పురం నుంచి పెద్ద ఎత్తున మహిళలు, ప్రజలు నల్లపరెడ్డి నివాసానికి చేరుకొని ఘటన స్థలాన్ని మొత్తం చూసి తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు మాజీ మంత్రి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ని మరియు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి సంఘీభావాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి సీనియర్ నాయకులు కొండూరు చంద్ర మరియు వైసీపీ స్థానిక నాయకులు, స్థానిక సంస్థల ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

# మంచికల్లులో ఇంటింటి కి టీడీపీ కార్యక్రమంలో జూలకంటి గౌతమ్ రెడ్డి.... పల్లెల ప్రగతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం... జూలకంటి గౌతమ్ రెడ్డి ...



రెంటచింతల పలనాడు జ్యోతి రెంటచింతల,( జూలై 17 ) : పల్లెసీమల ప్రగతి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమౌతుందని అధికారంలోకి రావడంతోటే ఎన్టీఆర్ భరోసా పింఛన్లను రూ.4 వేలకు పెంచి వారి హృదయాల్లో సీఎం చంద్రబాబు శాశ్వితంగా నిలిచిపోయారని దేశంలో ఎక్కడా లేని విధంగా పెద్దమొత్తంలో అందచేస్తున్నారని ఎమ్మెల్యే బ్రహ్మానందరెడ్డి తనయుడు గౌతమ్ రెడ్డి అన్నారు. గురువారం రాత్రి మంచికల్లు గ్రామంలోని ఎస్టీ కాలనిలో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి టీడీపీ కార్యక్రమంలో పాల్గొని కరపత్రాలను అందచేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఏడాదిలోపు అమలు చేసిన ఏకైక ప్రభుత్వం కూటమేనన్నారు. వైసీపీ అధికారంలో వుండగా టీడీపీ శ్రేణులను ఊర్లల్లోంచి వెళ్లగొట్టారని అక్రమ కేసులు బనాయించి జైళ్ల పాలు చేశారని నిశితంగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు అబ్బిరెడ్డి, సర్పంచ్ గోగుల పుల్లారెడ్డి, వెంకట్రామిరెడ్డి. ,సొసైటీ చైర్మన్ యరపతినేని మట్టయ్య, శీలంనేని శివ, మండలపు హనిమిరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, సుబ్బారావు, విక్టర్ రామకృష్ణ తాడపనేని కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# చిలకలూరిపేటలో మాజీ మంత్రి విడుదల రజిని ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ - మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పి ఎ సి మెంబర్ వినుకొండ మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు






వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ తెలుగుదేశం పార్టీ ప్రజలను మోసం చేసే మాఫియా రాజకీయాల్లో దిగజారిందని, వారి నాయకులు మాటల్లో మాత్రం 'ముందడుగు' అంటున్నా, నిజంగా తీసే అడుగు వెనకడుగేనని, దీనికి చిరునామా చంద్రబాబు అని మాజీ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు పేర్కొన్నారు.

బ్రహ్మనాయుడు మాట్లాడుతూ...

ఇక్కడ ఉన్న శాసనసభ్యుడు పుల్లారావు చేస్తున్న రాజకీయ అరాచకాలను అడ్డుకునేందుకు జగన్మోహన్ రెడ్డి ప్రత్యేకంగా రజినమ్మ ని పంపించారు. ఆమె యోధురాలు. గుర్రమెక్కి స్వారీ చేసే శక్తి ఆమెకే ఉంది. ఆ స్వారీలో పుల్లయ్యలు, చంద్రబాబులు అందరూ తుడిచిపెట్టబడతారు అని, అలానే కూటమి నేతలు రెడ్ బుక్ రాస్తే చంద్రబాబు, టీడీపీ నాయకుల అక్రమాలు, స్థానిక అధికారుల కుట్రలు అన్నింటిపై రజినమ్మ ప్రజల కోసం ఒక "బుక్" రాస్తున్నట్లు బ్రహ్మనాయుడు వెల్లడించారు.

# నేడు చీరాల మున్సిపల్ చైర్మన్ ఎన్నిక - మంత్రి పార్థసారథి, ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్ హాజరు

చీరాల (బాపట్ల) :పలనాడు జ్యోతి: చీరాల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎంపిక నేడు మున్సిపల్ కార్యాలయంలో జరగనున్న నేపథ్యంలో ఈ ఎంపిక ప్రక్రియకు జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి, ఎంపీ తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య లు హాజరయ్యారు. మే 4వ తారీఖున చైర్మన్ జంజనం శ్రీనివాసరావు పై కౌన్సిలర్లు అవిశ్వాసం పెట్టిన నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిర్ణయం మేరకు బుధవారం చీరాల మున్సిపల్ కార్యాలయంలో నూతన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ల ఎంపిక జరుగుతుంది. ఈ కార్యక్రమానికి మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లంతా హాజరుకాగా చేతులెత్తే విధానంతో నూతన చైర్మన్ ను ఎన్నుకోనున్నారు. అయితే మున్సిపల్ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీసులు భద్రతా చర్యలు చేపట్టారు. ప్రస్తుతం నూతన చైర్మన్ ఎంపిక బరిలో ఉల్లిపాయల సుబ్బయ్య, మించాల సాంబశివరావుల మధ్య ప్రధానంగా పోటీ నెలకొంది. అయితే మరి కాసేపట్లో జరుగనున్న చైర్మన్ అభ్యర్థి ఎంపిక రాజకీయవర్గంలోనూ, పట్టణ ప్రజల్లోనూ హాట్ టాపిక్ గా ఉంది.

మున్సిపల్ కార్యాలయానికి చేరుకున్న మంత్రి పార్థసారథి



చీరాల నియోజకవర్గ పర్యటనలో భాగంగా బుధవారం ఉదయం ఐటిసి అతిథి గృహానికి రాష్ట్ర సమాచార గఅహ నిర్మాణశాఖ మంత్రి, జిల్లా ఇన్ఛార్జి కొలుసు పార్థసారథి విచ్చేశారు. చీరాల శాసన సభ్యులు ఎం.కొండయ్య మర్యాదపూర్వకంగా మంత్రిని కలిశారు. చీరాల నియోజక వర్గంలో జరిగే సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమానికి మంత్రి కొలుసు పార్థసారథి హాజరుకానున్నారు.

# మోర్త పొలం బడి లో రైతులకు ఏవో సూచనలు




ఉండ్రాజవరం: పలనాడు జ్యోతి: మనిషికి టీకా ఎంత అవసరమో పంటకు విత్తన శుద్ధి అంతే అవసరమని మండల వ్యవసాయ అధికారి బి. రాజారావు తెలిపారు. గురువారం మోర్త గ్రామంలో నిర్వహించిన పొలం బడి లో ఆయన రైతులకు పలు సలహాలు, సూచనలు అందజేశారు. దానిలో భాగంగా రైతు మంచి విత్తనాలను ఎంపిక చేసుకొని, వాటిని తప్పనిసరిగా విత్తనశుద్ధి చేసిన పిమ్మట మాత్రమే వాడుకోవాలన్నారు. తద్వారా విత్తనాల ద్వారా సంక్రమించేటువంటి పలు రకాల పురుగులు, తెగుళ్ల బారి నుండి పంటను రక్షించుకోవడంతోపాటు, అతి తక్కువ ఖర్చుతో పర్యావరణానికి ముప్పు లేకుండా ఆరోగ్యవంతమైన దిగుబడి పొందవచ్చని సూచించారు. అలాగే విత్తన శుద్ధి తరువాత విత్తన మొలక శాతం కూడా పరిపాటని, 75 శాతం కంటే ఎక్కువ శాతం మొలక వచ్చినప్పుడు మాత్రమే ఆ విత్తనాలను నారు మడిలో వెదజల్లుకోవాలన్నారు. ప్రస్తుతం మండలంలో 90 శాతం వరి నాట్లు పూర్తయ్యాయని, ఈ సందర్భంగా కలుపు యాజమాన్యంలో తగు జాగ్రత్తలు పాటించాలని సలహా ఇచ్చారు. వరి పంటకు ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన పథకం క్రింద ఆగస్టు 15లోగా ప్రీమియం చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొలం బడి రైతులు, ఉద్యాన సహాయకులు దీప్తి, నాగమణి పాల్గొన్నారు.

# నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డిని విమర్శించే స్థాయి మీది కాదు



విడవలూరు (పలనాడు జ్యోతి) జూలై 17 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరు నియోజకవర్గం విడవలూరు మండలం విడవలూరు గ్రామంలోని నెహ్రూ నికేతన్ స్కూల్లో వైఎస్ఆర్సిపి మీడియా సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మాట్లాడుతూ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటిపై టిడిపి విధ్వంసం చెయ్యటం తగదు అన్నారు. వైసీపీ పార్టీలో ఉంటూ నల్లపురెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ద్వారా అభివృద్ధి చెంది ఆయనను అనటం ఎద్దూరంగా ఉంది అన్నారు ప్యాకేజీల కోసం టిడిపిలోకి వెళ్లి ఇలాంటి విద్వాంసాలు చేస్తున్నారని నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ని విమర్శించే స్థాయి మీది కాదని హితవు పలికారు. నిన్నటిదాకా వైసీపీలో ఉన్న నాయకులు ప్యాకేజీకి అమ్ముడుపోయి టిడిపిలో కెళ్ళి ప్రసన్నకుమార్ రెడ్డిని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. టిడిపి నాయకులు చెప్పిన వాగ్దానాల్లో సూపర్ సిక్స్ ను అమలు చేయాలని వాటిని పక్కన నెట్టి చౌకుబార విమర్శలు చేయటం తగదు అన్నారు. తాము కూడా ఇంటింటికి వెళ్లి టిడిపి చెప్పిన అబద్ధాలను ప్రజలకు వివరిస్తామని తెలిపారు. కొందరు నాయకులు ప్రసన్నకుమార్ రెడ్డి ఇంటి పేరు మార్చుకోవాలని మరియు ఆయనను ఈ నియోజకవర్గంలో నుంచి పంపిస్తామని పిచ్చి పట్టినట్టు మాట్లాడుతున్నారని వారు ఎక్కడి నుంచి వచ్చారు వాళ్ళు బతుకు ఎందో గుర్తు చేసుకోవాలని పేర్కొన్నారు. దొర్లుడు పుచ్చకాయ లాంటి

# రాజోలు లో సుపరిపాలనలో తొలి అడుగు




అమలాపురం/రాజోలు పలనాడు జ్యోతి, జూలై 17: డా బీ ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు గ్రామంలో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి, ఎంపీ గంటి హరీష్ బాలయోగి, ఎంఎల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దాపురం నియోజకవర్గం పరిశీలకులు టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగ కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, మంగిన భూదేవి నాని, చాగంటి స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఐఐటీ విద్యార్థి వెంకటరాజు కు మొబైల్ బహూకరణ



ఆలమూరు :పలనాడు జ్యోతి: జేఈఈ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ప్రతిభను కనబర్చి దేశ ఆర్థిక రాజధాని ముంబైలోని ఐఐటి కళాశాలలో సీటు సాధించిన తోట మోహన్ నాగ వీర వెంకటరాజుకు మొబైల్ బహుకరణ జరిగింది. గ్రామానికి చెందిన వ్యాపారవేత్త, మదర్ తెరిసా సంఘం యూత్ అధ్యక్షులు సూరపురెడ్డి సతీష్ గురువారం విద్యార్థి ప్రతిభకు మెచ్చి సుమారు రూ 20 వేలు విలువైన ఆండ్రాయిడ్ ఫోన్ ను అందజేసారు. ప్రతిష్టాత్మక ఐఐటీ సీటు సాధించి గ్రామానికి పేరు ప్రఖ్యాతులు తీసుకువచ్చిన వెంకటరాజును ఆయన అభినందించారు. ఈసందర్భంగా తమ కుమారుడికి మొబైల్ ను బహుకరించిన యూత్ అధ్యక్షులు సతీష్ కు వెంకటరాజు తల్లిదండ్రులైన గ్రామ సర్పంచ్ భవానీ వెంకటేశ్వర్లు దంపతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆలమూరు పిఏసిఎస్ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తాం



ఆలమూరు :పలనాడు జ్యోతి: మండల కేంద్రంలోని పిఏసిఎస్ అభివృద్ధికి కట్టుబడి పని చేస్తామని మూడవసారి ఈ సొసైటీ కి అధ్యక్ష పదవి చేపట్టిన వంటిపల్లి వీర వెంకట సతీష్ కుమార్ అన్నారు. స్థానిక సహకార సంఘం భవనంలో త్రీసభ్య కమిటీ ప్రమాణస్వీకారం గురువారం నిర్వహించారు అధ్యక్షులుగా అధ్యక్షులుగా వంటిపల్లి సతీష్, సభ్యులుగా రామానుజుల సూర్య ప్రకాష్, గుబ్బల నాగ వెంకట్రావు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సతీష్ మాట్లాడుతూ రైతులకు ఆమోద యోగ్యమైన విధి విధానాలను సంఘం ద్వారా అమలు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన ప్రతి పథకాన్ని వారికి చేరేలా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు, రుణాలను సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వంటిపల్లి పాపారావు, మాజీ జెడ్పిటిసి రామానుజుల శేషగిరిరావు, టిడిపి మండల కార్యదర్శి సలాది నాగేశ్వరరావు, కూటమి నేతలు ఈదల రాంబాబు, చల్లా బాబి, డిపి రావు, సొసైటీ సీఈవో సుబ్రహ్మణ్య చౌదరి, తదితరులు పాల్గొన్నారు.

# డెంగీ నిర్మూలనపై అవగాహన




అంబాజీపేట :పలనాడు జ్యోతి: డెంగీ దోమలు గురించి, డెంగీ జ్వరాల బారిన పడకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలని సిహెచ్ఒ.అప్పారావు ప్రజలకు గురువారం అవగాహన కల్పించారు. డెంగీ మాసోత్సవాలు సందర్భంగా మాచవరం శివారు కొర్లపాటివారిపాలెంలో వైద్యసిబ్బంది ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్బగా అప్పారావు మాట్లాడుతూ ఆరు బయట స్టీలు గిన్నెలో వర్షం నీరు నిల్వ ఉండిన దానిలో డెంగ్యీ లార్వాను ఎలిమినేషన్ అంటే గచ్చుపై పారబోస్తే ఆక్సిజన్ సప్లయి ఉండకపోవడం లార్వా ప్యూహ దశలో చనిపోతుందన్నారు. సిహెచ్ఓ బి.అప్పారావు అవగాహన కల్పించారు. ఎర్రటి దద్దుర్లు, కళ్ళు కదల్చలేకపోవడం, అధిక ఉష్ణోగ్రత, హేమ రైడ్ లక్షణాలు కనిపిస్తే వెంటనే పిహెచ్సికి వచ్చి రక్తపరీక్షలు చేయించుకుని తగిన చికిత్స చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబార్డినెంట్ అధికారి ఎన్వి.రామారావు, ఎంపిహెచ్ఎఎకె.ప్రసాద్, ఎఎన్ఎం సుమలత, ఆశా వర్కర్ లు పాల్గొన్నారు.

# జాకేరు గ్రామంలో పర్యటించిన ఎంపీడీవో సూర్యనారాయణ



వేపాడ :పలనాడు జ్యోతి: వేపాడ మండలం జాకేరు గ్రామంలో ఎంపీడీవో సూర్యనారాయణ పర్యటించారు. అంగన్వాడీ సెంటర్, వెల్నెస్ సెంటర్, సచివాలయంను సందర్శించారు. సచివాలయ, అంగన్వాడి, వెల్నెస్ సెంటర్ సిబ్బంది పనితీరు పై ఆయన సమీక్ష చేశారు. అంగన్వాడీ సెంటర్, వెల్నెస్ సెంటర్, సచివాలయం ఆవరణములో పరిసరాలు శుభ్రత గురించి ప్లాస్టిక్ రహితంగా ఉండాలి అని సూచనలు చేస్తూ ఇంటి నుండి చెత్త సేకరణ గురుంచి పారిశుద్ధ కార్మికులకు వివరించడం జరిగింది. వెల్నెస్ సెంటర్ సందర్శించి వారి పని తీరు ప్రశంసిస్తూ ఎస్ డి జి గోల్డ్ స్లో లో భాగంగా జాకేరు గ్రామం హెల్త్ విలేజ్ గా డెవలప్మెంట్ చేయవలిసిందిగా సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, వెల్నెస్ సెంటర్ సిబ్బంది అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్టాండులోనికి వెళ్లే దారి గుంతలమయం



బనగానపల్లె :పలనాడు జ్యోతి: ఆర్టీసీ బస్టాండ్ లోనికి వెళ్లే దారి గుంతల మయంగా మారడంతో ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే గుంతల్లో నీరు నిలిచి ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారుల పరిస్థితి అగమ్య గోచరంగా మారుతుంది. ఆర్టీసీ బస్టాండు నుండి బస్సులు బయటకు వచ్చే దారి గుంతల మయంగా మారింది. మట్టి రోడ్డు కావడంతో వర్షం వస్తే గుంతల్లో నీరు నిలిచి ఆర్టీసీ బస్టాండు లోనికి వెళ్లే ద్విచక్ర వాహనదారులు జారిపడి గాయాల పాలవుతున్నారు. ద్విచక్ర వాహనంపై ఇద్దరు వెళితే అదుపుతప్పి కింద పడిపోతున్నారు. ఆర్టీసీ బస్టాండులోనికి వెళ్లే ప్రయాణికులు బురదమయంగా మారిన రహదారిలో వెళ్లలేక తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఆర్టీసీ అధికారులు పట్టించుకోకపోవడంతో గుంతలు వర్షం వస్తే చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి . అధికారులు తగు చర్యలు తీసుకొని గుంతలను పొడిచి వర్షపు నీరు ఆగకుండా చూడాలని ప్రయాణికులు, ద్విచక్ర వాహనదారులు కోరుతున్నారు.

# సి ఆర్ ఎ యం మిషన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే జయకృష్ణ



మన్యం :పలనాడు జ్యోతి: సీతంపేట ఏరియా ఆసుపత్రిలో సి ఆర్ ఎ యం మిషన్ ను పాలకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ ఐటీడీఏ పీవో యశ్వంత్ కుమార్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సి ఎస్ ఆర్ నిధులతో 13 లక్షలతో తెచ్చామని చెప్పారు. ఈ సందర్భంగా రోగులకు ఈ మిషన్ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆయన రోగులు గురించి అడిగి తెలుసుకున్నారు. త్వరలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఫోనులో పూర్తిచేసి అందుబాటులోకి తెస్తామనీ చెప్పారు. ఈ మిషన్ ద్వారా ఎముకలు బోన్స్ ఆపరేషన్ సులువుగా చేయవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ల కోఆర్డినేటర్ నాగభూషణం సూపర్డెంట్ శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

# ఈపూరు, బొల్లాపల్లి మద్యం దుకాణాలు వద్ద డెకొయ్ ఆపరేషన్స్ ఎక్సైజు సీఐ డి. వెంకటేశ్వర్లు





వినుకొండ పలనాడు జ్యోతి ప్రతినిధి వినుకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఈ రోజు ఈపూరు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజు స్టేషన్ పరిధిలో ఈపూరులోని జనతా వైన్స్ మరియు బొల్లాపల్లి మండలం లోని పరమేశ్వరి వైన్స్, గణేష్ వైన్స్, వెంకటేశ్వర వైన్స్ మద్యం దుకాణాలు వద్ద ఆకస్మికంగా డెకొయ్ ఆపరేషన్ లు నిర్వహించి మద్యం అమ్మకం ధరలు నిర్ధారించుకోవడం జరిగింది. అలాగే మద్యం కొనుగోలు దారులతో మాట్లాడి మద్యం ఎమ్.ఆర్.పి ధరల కు విక్రయాలు జరుగుతున్నట్లు నిర్ధారయించుకోవడం అయ్యింది. బొల్లాపల్లి మండలం లోని మద్యం దుకాణములను ఇన్స్పెక్షన్ చేసి మద్యం నిల్వలను, షాపు రిజిస్టర్లను పరిశీలించడమైనది. ఉన్నతాధికారులు ఆదేశాలు మేరకు ఈపూర్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వున్న మద్యం దుకాణాల వద్ద ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యూ.ఆర్. సర్వే గురించి మద్యం దుకాణాలు వద్ద ప్రచారం చేయడం జరిగింది. ఈపూర్ సర్కిల్ పరిధిలో వున్న ప్రతి మద్యం దుకాణం వద్ద క్యూ.ఆర్. ను మొబైల్ ఫోన్ ద్వారా స్కాన్ చేసి సదరు మద్యం దుకాణం సిబ్బంది మీద, మద్యం నాణ్యత మీద, మద్యం ధర మొదలగు విషయాల మీద తమ అభిప్రాయం తెలుపవొచ్చు. ప్రతి రోజు ఎక్సైజ్ ఐ యాప్ ద్వారా సిబ్బంది కి విధులు కేటాయించి మద్యం దుకాణాలు మీద నిఘా ఉంచడం జరుగుతుంది. ఈ సందర్భంగా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ డి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మద్యం దుకాణ లైసెన్స్ దారులు మద్యం దుకాణాలులో ప్రభుత్వ నిబంధనలను తప్పక అమలుపరిచాలని, ఎం.ఆర్.పి. ధరలకే మద్యం అమ్మకాలు జరపాలని, లేని యెడల చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.


# ప్రజాసేవలో తంతి తపాలా శాఖ...






అమలాపురం/రాజోలు పలనాడు జ్యోతి, జూలై 17: బీ.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, రాజోలు లో ప్రజలకు సేవ చేయడంలో పోస్టల్ శాఖ ముందు వరుసలో ఉంటుందని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. అమలాపురం ఎంపీ గంటి హరీష్ మాధూర్ అద్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వల వెలిగించి, సుమారు రూ2.27 కోట్ల వ్యయంతో రాజోలు లో నిర్మించిన హెడ్ పోస్టాఫీసు ను మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యేలు దేవ వరప్రసాద్ లు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ పోస్టల్ శాఖ దానికే పరిమితం కాకుండా, బ్యాంకింగ్ రంగంలో కూడా పోస్టల్ శాఖ సేవలు అందిస్తుందని పెమ్మసాని అన్నారు. ఈ సందర్భంగా పోస్టల్ శాఖ లో సేవలందించిన వారికి చెక్కులను పంపిణీ చేశారు. పోస్టల్ అధికారులు పూల మాలలు వేసి భారీగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డోలా వీరాంజనేయులు, అయితాబత్తుల ఆనందరావు, ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కుడిపూడి సూర్యనారాయణ, జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, ఎన్డీఏ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రియుడు చేతిలో వివాహిత దారుణ హత్య





అమలాపురం/రాజోలు పలనాడు జ్యోతి, జూలై 17: డాక్టర్.బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా. రాజోలు మండలం బి.సావరం గ్రామంలో దారుణం, ప్రియుడు చేతిలో వివాహిత ఓలేటి పుష్ప(22) దారుణము గా హత్య చేసినట్లు, మొదటి పెళ్లి విడాకులు తీసుకున్న యువతి, తరువాత వేరే వ్యక్తి షేక్ సమ్మ (22)తో సహజీవనం, పెద్దల్లో సమక్షంలో పెళ్లి, మద్యం మత్తులో తరచూ వివాహితతో గొడవలు పడుతున్న షేక్ సమ్మ, రాత్రి మద్యం మత్తులో ఇరువురి మధ్య జరిగిన ఘర్షణలో పుష్పను కత్తితో ఛాతిలో పొడిచి పరారైన సమ్మ, అక్కడక్కడే మృతి చెందిన వివాహిత, అడ్డుగా వెళ్లిన యువతి తల్లి, అన్న పై కూడా దారుణంగా కత్తితో దాడి చేసిన సమ్మ, హత్య అనంతరం పరారిలో యువకుడు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు చేస్తున్న సిఐ.నరేష్ కుమార్, ఎస్సై రాజేష్, సిబ్బంది, దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# పాలువాయి సొసైటీ చైర్మన్ బాధ్యతలు స్వీకరిస్తున్న అల్లం నాగలక్ష్మి....

## అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తా... సొసైటీ చైర్మన్ అల్లం నాగలక్ష్మి....



రెంటచింతల పలనాడు జ్యోతి రెంటచింతల, (జూలై 17 ) :అన్నదాతల సంక్షేమానికి కృషి చేస్తానని సకాలంలో ఏరువులు, ఇతర రుణాలందించడానికి శక్తి వంచన లేకుండా ప్రయత్నిస్తానని పాలువాయి సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన అల్లం నాగలక్ష్మి హామినిచ్చారు. గురువారం జడీడీసీసీబి మేనేజర్ కరుణబాబు నాగలక్ష్మితో పాటు ఇద్దరు డైరెక్టర్ కాండానాయక్. పున్నయ్య చేత పదవీ స్వీకార ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా రైతుల అభివృద్ధికి పాటుపడతానన్నారు.పలు గ్రామాల నుంచి టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కుర్రి శివారెడ్డి, మాజీ ఎంసీసీ శౌంరిరెడ్డి నాగమ్మనర్సిరెడ్డి, సర్పంచ్ మందలపు విజయలక్ష్మి లచ్చిరెడ్డి, అల్లం బ్రహ్మారెడ్డి, లింగా పున్నారావు, నాగయ్య చౌదరి, యరపతినేని మట్టయ్య, అర్జున్, సాంబయ్య, రాయపరెడ్డి, సీఈవో రాజసాగర్ రెడ్డి, రామకృష్ణ, సహాయమేనేజర్ నరశింహారావు, అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


# చీరాల నూతన మున్సిపల్ చైర్మన్ గా సాంబశివరావు

చీరాల:పలనాడు జ్యోతి: చీరాల మునిసిపల్ చైర్మన్ అభ్యర్థిగా మీంచాల సాంబశివరావును ఏకగ్రీవంగా కౌన్సిలర్లు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో జరిగిన నూతన మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ఎంపిక పూర్తయింది. ఎంపిక ప్రక్రియకు జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారధి, ఎంపి తెన్నేటి కృష్ణ ప్రసాద్, ఎమ్మెల్యే ఎంఎం కొండయ్యలు హాజరయ్యారు. ఈ సందర్భంగా అభ్యర్థి ఎంపిక పూర్తి కావడంతో కౌన్సిలర్లు అందరూ ఆయనకి శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రస్తుతం వైస్ చైర్మన్ల ఎంపిక ప్రక్రియ కొనసాగుతోంది. ఇదిలా ఉండగా చైర్మన్ పదవిని ఆది నుండి ఆశిస్తున్న ఉల్లిపాయలు సుబ్బయ్య ఈసారి కూడా చైర్మన్ పదవి దక్కకపోవడంతో అసహనంతో కౌన్సిల్ సమావేశం నుండి బయటకు వెళ్ళిపోయారు. నూతన మున్సిపల్ చైర్మన్గా మించాల సాంబశివరావు ఎన్నిక కావడంతో ఆయన వర్గీయులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఎడిటర్ : రామిశెట్టి శ్రీనివాసరావు RNI. No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
అక్షరమే ఆయుధంగా...
తెలుగు దినపత్రిక
శుక్రవారం.18.07.2025

# ఇచ్చిన ప్రతీ హామీని అమలుచేస్తున్నాం : రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల





తూర్పుగోదావరి జిల్లా: రాజమహేంద్రవరం,పలనాడు జ్యోతి:. కడియం మండలంఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అధికారంలోకి వచ్చాక అమలు చేస్తున్నామని రాజమండ్రి రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల వచ్చే చౌదరి వ్యాఖ్యానించారు.బుధవారం కడియం మండలం కడియపులంక, వెంకయ్యమ్మపేట గ్రామాల్లో జరిగిన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై కూటమి అధికారంలోకి వచ్చాక జరిగిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించడం ద్వారా మహిళలకు భారం తప్పిందన్నారు. తల్లికి వందనంతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి నగదు జమ చేస్తున్నామన్నారు.

వైసిపి హయాంలో గ్రామాల్లో ఒక్క అభివృద్ధి కార్యక్రమం కూడా జరగలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే ఎన్నో పనులు చేపట్టామని ఆయన తెలిపారు. స్థానిక నాయకులు,టిడిపి రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి సమపాళ్లలో సాగుతుందన్నారు. ఏడాదిలో జరిగిన అభివృద్ధిని మించిన అభివృద్ధి మరో నాలుగేళ్లలో జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు. ప్రజాప్రభుత్వాన్ని ప్రతీ ఒక్కరూ ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన పలువురు ఎమ్మెల్యే గోరంట్ల వద్ద తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. అనంతరం వెంకయ్యమ్మపేట అంగన్వాడీ కేంద్రం లో పరికరాలు, పుస్తకాలు ఎమ్మెల్యే గోరంట్ల చేతుల మీదుగా పంపిణీ చేశారు.

ఈకార్యక్రమంలో సర్పంచ్ పాటంశెట్టి రాంజీ,టిడిపి రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు మార్గాని సత్యనారాయణ,రాష్ట్ర మహిళ ప్రధాన కార్యదర్శి మజ్జిపద్మ,ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్,మండల

టిడిపి అధ్యక్షులు వెలుగుబంటి నాని,మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు బోడపాటి గోపి,ఎమ్మార్ పాలెం సర్పంచ్ అన్నందేవుల చంటి, సత్తి గిరి,బొరుసు శేషగిరి,వారారాము, గోరు నాగేశ్వరరావు,పాతూరి రాజేష్, వరగోగుల వెంకటేశ్వరరావు,బండి నాగమణి,ఎం.విజయ,జల్దికృపారావుబిజెపినాయకులు బొర్సుసుబ్రహ్మణ్యం, కొటికలపూడి వెంకటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

# జిల్లా ప్రజలకు ట్రాఫిక్ పోలీస్ వారి విజ్ఞప్తి





తూర్పుగోదావరి జిల్లా:. రాజమహేంద్రవరం, పలనాడు జ్యోతి:. నగరంలో చుట్టుపక్కల మరియు పట్టణ ప్రజలందరికీ వారి యొక్క మోటార్ సైకిల్ వాహనం నడిపే సమయంలో ఖచ్చితంగా హెల్మెట్ ను ధరించవలెను. హెల్మెట్ ధరించని వారికి కొత్త మోటార్ వెహికల్ చట్టం ప్రకారం జరిమానా విధించబడును. చాలామంది ప్రజలు అవగాహన లేకపోవడం వలన, కొన్ని సోషల్ మీడియాలో ప్లాట్ ఫామ్లలో పట్టణ/ మున్సిపాలిటీ/కార్పొరేషన్ ప్రాంతాల్లో హెల్మెట్ అవసరం లేదని కొన్ని ఫేక్ మెసేజ్లు చూసి హెల్మెట్ అవసరం లేదు అని అపోహతో ఉన్నారు. అటువంటి అవాస్తవాలు నమ్మవద్దని మోటార్ సైకిల్ నడిపే ప్రతివ్యక్తి కచ్చితంగా హెల్మెట్ ధరించాలని లేనిచో జరిమానా విధించబడుతుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మహమ్మద్ నబి అన్నారు. దీనిలో భాగంగానే జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఐ.పీ.ఎస్., ఆదేశాల ప్రకారం రోడ్డు ప్రమాదాలు అరికట్టాలని ఉద్దేశంతో మరియు తూర్పుగోదావరి ప్రజల భద్రతను దృష్టిలో పెట్టుకొని జిల్లా ట్రాఫిక్ పోలీస్ వారు ప్రతిరోజు హెల్మెట్ ధరించడం పై స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు హెల్మెట్ ధరించని వాహనాదారులకు కొత్త మోటర్ వెహికల్ చట్టంపై అవగాహన కల్పిస్తూ మరియు హెల్మెట్ ధరించని వారికి కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నారు. అంతేకాక రాజమహేంద్రవరం పట్టణంలో ప్రవేశించే అన్ని రోడ్ల నందు ట్రాఫిక్ పోలీస్ వారు హెల్మెట్ ధరించడం పై అవగాహన ఫ్లెక్సీలను మరియు విధించబడే జరిమానాను తెలియజేసే విధంగా అన్ని రోడ్ల నందు ఫ్లెక్సీలను కూడా ఏర్పాటు చేసి ప్రజలకు హెల్మెట్ పై అవగాహన కల్పిస్తున్నారు

# వయస్సు పెరిగినా క్రీడాస్ఫూర్తి తగ్గకూడదు

## 40ఏళ్ల కేటగిరీలో క్రికెట్ టోర్నీ నిర్వహించడం అభినందనీయం

## మాస్టర్స్ కప్ టోర్నీలో మ్యాచ్ లు ప్రారంభిస్తూ ఎమ్మెల్సీ సోము వీర్రాజు






తూర్పుగోదావరి జిల్లా : రాజమహేంద్రవరం,పలనాడు జ్యోతి: భారత్ రైసింగ్ ఫౌండేషన్ జై కిషన్ (జె.కె) ఆధ్వర్యం లో రాజమండ్రి జిల్లా పోలీస్ గ్రౌండ్ లో మాస్టర్స్ కప్ టోర్నీ (40 సం. కేటగిరీ ) క్రికెట్ పోటీల కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్సీ సోము విచ్చేసారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు జిల్లాల్లో ఉన్న క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో జైకిషన్ టీమ్ మొక్కవోని ధైర్యంతో 40ఏళ్ళు దాటిన వారికి క్రికెట్ పోటీలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. కుంబ్లే లాంటివాళ్లు ఆట నుంచి రిటరవుతున్నారని, అయితే రిటైర్ అనేది టైర్ కాదని క్రీడా స్ఫూర్తి అన్నివేళలా ఉండాలని సోము వీర్రాజు అన్నారు. 40ఏళ్ల వయస్సులో ఆడితే ఇబ్బందేమీ ఉండదని, ఎందుకంటే వయస్సు పెరుగుతున్నా సరే, ఆ భావనను దరిచేరనీయకుండా ముందుకు వెళ్లాలని ఆయన ఉత్సాహపరిచారు. రాజమండ్రికి స్టేడియం, క్రీడా సౌకర్యాలు సమకూరనున్నాయని అందుచేత ప్రతిరోజూ ప్రాక్టీసు చేస్తూ క్రీడల్లో పాల్గొనాలని సోము వీర్రాజు సూచించారు. టాస్ వేసి, క్రికెట్ టీములను పరిచయం చేసుకున్నారు. బ్యాటింగ్ చేసి మ్యాచ్ ప్రారంభించారు. జైకిషన్(జె.కె), మిధున్ వర్మ ,మూర్తి చౌదరి, చల్లా బాల మురళి అడబాల రామకృష్ణ, చైతన్య, పిల్లి గంగరాజు, కాలెపు సత్య సాయిరాం, కళ్యాణ్, నాగార్జున, కందికొండ రమేష్, ఉమాదేవి, తదితరులు పాల్గొన్నారు.8 రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ క్రికెట్ టోర్నమెంట్ లోతూర్పు పశ్చిమగోదావరి,కాకినాడ జిల్లాల నుంచి టీమ్ లు పాల్గొంటున్నాయి.

# నేడు గోకవరం సొసైటీ చైర్మన్ గా గాజింగం సత్తిబాబు ప్రమాణ స్వీకారం.



గోకవరం పలనాడు జ్యోతి: గోకవరం సొసైటీ చైర్మన్ గా నేడు గాజింగం సత్యనారాయణ (సత్తిబాబు) ప్రమాణ స్వీకారం చేయనున్నారు. జగ్గంపేట శాసనసభ్యులు ,టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ సమక్షంలో సత్తిబాబు ప్రమాణస్వీకారం జరగనున్నది. సుదీర్ఘ రాజకీయ అనుభవం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన సత్తిబాబు రాజకీయంలో ఎన్నో బాధ్యతలను భుజాన వేసుకొని ఎన్నికలను చాలా హుందాతనంగా నడిపించిన అనుభవం ఆయనకు ఒక ప్రత్యేకత.. సార్వత్రిక ఎన్నికలలో నాలుగు పర్యాయాలు జ్యోతుల నెహ్రూ వెనక ఎలక్షన్ నిర్వహించిన ఘనత ఈయనకు సొంతం. గతంలో మండల కన్వీనర్ గా బాధ్యతలు నిర్వహించారు. సత్తిబాబు గత ప్రభుత్వంలో సొసైటీ చైర్మన్ గా పదవి నిర్వహిస్తూ, జ్యోతుల నెహ్రూ సార్వత్రిక ఎన్నికల కోసం సొసైటీకి రాజీనామా చేసి నెహ్రూ వెంట నడవడం జరిగింది. అందుకుగాను ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ గోకవరం సొసైటీని మరల రెండవసారి సత్తిబాబు కు పట్టం కట్టారు. రాజకీయంగా వీరి తండ్రి గాజింగం వీరభద్రం 1995లో గోకవరం జడ్పిటిసిగా ప్రజలకు సేవలందించారు. వారసత్వంగా సత్తిబాబు రాజకీయాలలో కొనసాగుతూ నిత్యం ప్రజల కష్టనష్టాలు పాలుపంచుకుంటూ ముందుకు సాగుతున్నారు. గతంలో సొసైటీ చైర్మన్ గా రైతులకు సేవలందించిన సత్తిబాబు మరల సొసైటీ చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించడంపై మండల రైతాంగం తమ హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన నాయకుడు సొసైటీ చైర్మన్ గా రెండవసారి ప్రమాణ స్వీకారం చేయనున్న తరుణంలో కూటమి నాయకులు, రైతులు ,ప్రజలు భారీగా ర్యాలీ సత్తిబాబు ఇంటికి తరలిరానున్నారు.

# ప్రజల దాహార్తి తీర్చే కార్మికులకు19 నెలలైనా జీతాలు ఇవ్వరా

## పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు






రాజమహేంద్రవరం పలనాడు జ్యోతి:సత్యసాయి త్రాగునీటి ప్రాజెక్టు కార్మికులు 53 మంది తమకు రావలసిన 19 నెలల జీతాలు ఇవ్వాలని గత తొమ్మిది రోజులుగా విధులు బహిష్కరించి రాజమండ్రి లాలాచెరువు సెంటర్లో గల రక్షిత మంచినీటి పథకం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం వద్ద తమకు న్యాయం చేయాలని సమ్మె చేస్తున్నా సరే ప్రభుత్వం సమస్య పరిష్కరించకుండా కాయాపన చేయడంపై సామాజిక ఉద్యమకారుడు పాటంశెట్టి సూర్యచంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. 100 గ్రామాలలో ప్రజలు సత్యసాయి పైప్ లైన్ ద్వారా వచ్చే మంచినీళ్లు రాక అనేక ఇబ్బందులుపడుతున్నారని,ప్రజలకుత్రాగునీరుఅందించడం,త్రాగునీరు అందించే కార్మికులకు సకాలంలో జీతాలు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అన్నారు. 19 నెలలుగా జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంభ పోషణ ఏ విధంగా సాగుతుంది అని సంబంధిత అధికారులను సూర్యచంద్ర ప్రశ్నించారు.ఈ ఎస్ ఐ , పిఎఫ్ గత 25 నెలలుగా చెల్లించకపోవడం వలన అనేక సదుపాయాలనుకోల్పోయారన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారని, ప్రజలకు ఉచిత తాగునీరు అందించాల్సిన ప్రభుత్వం సత్యసాయి త్రాగునీటి పథకానికి నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వనిర్లక్ష్యానికినిదర్శనమన్నారు. ప్రతిసారి జీతాల కోసం రోడ్డుపై టెంట్ వేసి ఈ విధంగా నిరసన తెలిపితే గాని జీతాలురావు అనే ధోరణి నుండి కార్మికులకు శాశ్వత పరిష్కారం కల్పించి ప్రతినెలా జీతాలు వచ్చే ఏర్పాటు చేయాలని సూర్యచంద్ర ప్రభుత్వాన్ని కోరారు.సంబంధిత పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్పందించి వీరి సమస్యను పరిష్కరించి తక్షణమే 90 గ్రామాలకు సత్యసాయి పథకం ద్వారా త్రాగునీరు అందించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు.

జగ్గంపేట,రాజానగరం, రంపపచోడవరం శాసనసభ్యులు మరియు జిల్లా కలెక్టర్ లు బాధ్యత తీసుకొని సమస్య తక్షణం పరిష్కరించాలని సూర్యచంద్ర డిమాండ్ చేశారు. సమస్య పరిష్కారం చేయని పక్షంలో సత్యసాయి మంచినీటి పథకం ద్వారా ఇబ్బంది పడుతున్న 100 గ్రామాల ప్రజలతో కలిసి ఆందోళనలు, నిరసనల ద్వారా కార్మికులకు అండగా నిలుస్తామని తెలిపారు.


# అభివృద్ధి పనులను పరిశీలించిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు




గోకవరం పలనాడు జ్యోతి: మండలంలోని తంటకొండ గ్రామంలో ఎంపీపీ నిధులతో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఎంపీపీ శంకర శ్రీవల్లి వీరబాబు బుధవారం పరిశీలించారు. స్థానిక ఎస్సీ పేటలో పది లక్షల రూపాయలతో

నిర్మిస్తున్న డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. అలాగే గ్రామంలో ఎనిమిది లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కల్వర్టు నిర్మాణ పనులను పరిశీలించారు. వారి వెంట స్థానిక నాయకుడు బద్దిరెడ్డి అప్పన్న దొర, వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు తదితరులు ఉన్నారు.

# జనసేన నాయకులు నాగబాబు దిండు గణేష్ కు ఆర్థిక సహాయం.






గోకవరం పలనాడు జ్యోతి: గోకవరం మండలంకొత్తపల్లి గ్రామానికి చెందిన దిండి గణేష్ అనే 19 ఏళ్ల బాలుడికి రెండు కిడ్నీలు పాడై కనీసం మందులు కొనుక్కునే స్తోమత లేక సహాయం కోసం ఎదురు చూస్తున్నాడు . ఈ సందర్భంగా బుధవారం తంటికొండ గ్రామానికి చెందిన సీనియర్ జనసేన నాయకులు నాగబాబు దిండు గణేష్ కు మందుల అవసర నిమిత్తం 5000 రూపాయలు కూటమి నాయకులు చల్లా రాజ్యలక్ష్మి కి అందజేశారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు చల్లా రాజ్యలక్ష్మి మాట్లాడుతూ నాగబాబు లాగే మరి కొంతమంది దాతలు అ బాలుడికి ఆర్థిక సహాయం అందించాలని కూటమి నాయకురాలు చల్లా రాజ్యలక్ష్మి పత్రిక ముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో. టిడిపి సీనియర్ నాయకులు దిండి వెంకటేశ్వరరావు, దిండి సూరిబాబు, తెంటీ అప్పారావు, ఆనంద్ మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# వైస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శిగా తోలేటి రాంప్రసాద్.





గోకవరం పలనాడు జ్యోతి: వైస్సార్ సీపీ రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శిగా గోకవరం సంజీవయ్యా నగర్ కి చెందిన సీనియర్ వైసిపి నాయకులు తోలేటి రాంప్రసాద్ ని వైస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు వై ఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు మేరకు,మాజీ మంత్రి,మాజీ పార్లమెంటు సభ్యులు,జగ్గంపేట నియోజకవర్గ సమన్వయకర్త తోట నరసింహం,వైస్సార్ సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధానకార్యదర్శి యువకులు తోట శ్రీరాంజీలు సిఫార్స్ తో నియమించినట్లు తెలిపారు.ఈ సందర్భంగా రాంప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం కష్టపడి సేవ చేసినందుకు గాను అధిష్టానం,ఇంచార్జి వారు గుర్తించి రాష్ట్ర ఎస్సి సెల్ కార్యదర్శిగా బాధ్యత అప్పగించిన ప్రియతమ నాయకులు జగన్మోహన్ రెడ్డి కి,తోట నరసింహంకి, రాంజీకి, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం చేయడానికి కష్టపడి పని చేస్తానని, ప్రతి ఒక్కరిని కలుపుకునివెళుతూముఖ్యమంత్రిగా జగన్మోహన్రెడ్డి,ఎమ్మెల్యేగా తోట నరసింహం గెలుపు కోసం అహర్నిశలు కష్టపడి పని చేస్తానన్నారు. అనంతరం తోట నరసింహం ,తోట రాంజీ రాంప్రసాద్ ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్ సీపీ పంచాయతీరాజ్ విభాగం జాయింట్ సెక్రటరీ సుంకర వీరబాబు, వీరబాబు,గోకవరం మండల వైస్సార్ సీపీ కన్వీనర్ పాటి రాంబాబు,సీనియర్ నాయకులు నరాలశెట్టి నరసయ్య, అంబటి అబ్రహం, పాటి వివేక్, నందూరి బుజ్జి,ఇనకోటి దివానం, అరుణ్, పాల్గొన్నారు.

RNI No. APTEL/2023/86199
పలనాడు జ్యోతి
తెలుగు దినపత్రిక
శుక్రవారం.18.07.2025

# సంపాదకీయం

## కాలుష్య కాసారం

దేశం కాలుష్య కాసారంగా మారుతున్న తీరు తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. స్విస్ ఎయిర్ టెక్నాలజీకి చెందిన ప్రతిష్ఠాత్మక సంస్థ 'ఐక్యు ఎయిర్' తాజాగా విడుదల చేసిన 'ది వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్-2024' ప్రకారం ప్రపంచంలోని 20 అత్యంత కాలుష్య నగరాల్లో 13 మన దేశంలోనే ఉన్నాయి. ప్రపంచంలోనే అత్యంత కాలుష్య రాజధాని నగరంగా ఢిల్లీ కొనసాగుతూనే ఉంది. అస్సాం-మేఘాలయ సరిహద్దుల్లోని బైర్నిహాట్ పట్టణం వాయు కాలుష్యంలో ఢిల్లీని మించిపోయి, అత్యంత కాలుష్య నగరాల జాబితాలో ప్రపంచంలోనే మొట్టమొదటి స్థానంలో నిలవడం మరింత ఆందోళనకరం! మేఘాలయకు చెందిన ఈ చిన్న నగరంలో అభివృద్ధి పేరుతో విచ్చలవిడిగా పరిశ్రమలు ఏర్పాటు చేయడమే ఈ పరిస్థితికి కారణం. ఈ నివేదిక ప్రకారం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బహామాస్, బార్బడోస్, గ్రెనడా, ఎస్టోనియా, ఐస్‌లాండ్ దేశాలు మాత్రమే ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్దేశాల మేరకు వాయు కాలుష్యాన్ని నియంత్రించగలిగాయి. భారత్ 2023తో పోలిస్తే అత్యధిక కాలుష్య ర్యాంకుల్లో మూడవ స్థానం నుండి ఐదవ స్థానానికి చేరి కొంత మెరుగైన ఫలితాలు సాధించినట్లు నివేదిక పేర్కొంది. పి.ఎం 2.5 స్థాయిని 7 శాతానికి తగ్గించగలిగింది. అయినప్పటికీ, పాకిస్తాన్, బంగ్లాదేశ్ తదితర దేశాల సరసన డేంజర్ జోన్‌లోనే కొనసాగుతుండటం, కాలుష్య నగరాల సంఖ్య పెరుగుతుండటం పొంచివున్న ముప్పును నిర్ధారిస్తున్నది.

చికాగో విశ్వవిద్యాలయానికి చెందిన ఎనర్జీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ 2023 లోనే కాలుష్య స్థాయి ఇదే మాదిరి కొనసాగితే ఢిల్లీ ప్రజానీకం తమ జీవిత కాలంలో 11.9 సంవత్సరాలు కోల్పోతారంటూ హెచ్చరిక చేసింది. ఆ నివేదిక ప్రకారం ప్రపంచ ఆరోగ్య సంస్థ జారీ చేసిన మార్గదర్శకాలను మించిన కాలుష్యంలో దేశంలోని మొత్తం జనాభా మగ్గుతోంది. ప్రతి క్యూబిక్ మీటర్‌కు 40 మైక్రోగ్రాముల కాలుష్యానికి అనుమతి ఇస్తూ మన దేశం రూపొందించుకున్న సొంత నాణ్యతా ప్రమాణాలు సైతం ఆచరణలో అమలు కావడం లేదు. జాతీయ పరిమితి కన్నా అధికంగా కాలుష్యం ఉన్న ప్రాంతాల్లో దేశంలోని 67.4 శాతం జనాభా జీవనం సాగిస్తోంది. 2023లోనే వెలువడిన 'ది లాన్‌సెట్ ప్లానెటరీ హెల్త్' నివేదిక ప్రకారం మన మహా నగరాలన్నీ వాయు కాలుష్యంతో అతలాకుతలమౌతున్నాయి. కాలుష్యంతో నిండిన గాలిని పీల్చడం ద్వారా దేశం మొత్తం మీద ప్రజానీకం సగటున 5.2 సంవత్సరాల జీవితాన్ని కోల్పోతున్నారు. వాయు కాలుష్య సంబంధిత రోగాల ద్వారా ప్రతి సంవత్సరం 15 లక్షల మంది మరణిస్తున్నారు. దేశ వ్యాప్తంగా అత్యధిక మరణాలకు కారణమవుతున్న వాటిలో వాయు కాలుష్యం ఐదవ స్థానంలో నిలుస్తోంది. ఈ కారణంగా ఢిల్లీలో 50 శాతం మంది చిన్నారుల ఊపిరితిత్తులు కోలుకోలేని విధంగా దెబ్బతిన్నాయి. పరిస్థితి ఇంత తీవ్రంగా ఉంది కాబట్టే 2019 నవంబర్‌లో అత్యున్నత న్యాయస్థానం 'నరకానికన్నా అధ్వాన్నంగా ఢిల్లీ నగరం తయారైంది' అని వ్యాఖ్యానించింది. ఆ సమయంలోనే సుప్రీంకోర్టు న్యాయమూర్తి అరుణ్ మిశ్రా 'పేలుడు పదార్థాలు అమర్చి ప్రతి ఒక్కరినీ చంపేయడం మంచిది.' అని అన్నారంటే అప్పటికే పరిస్థితి ఏ స్థాయికి దిగజారిందో అర్థం చేసుకోవచ్చు. అయినా, పాలకులలో స్పందన లోపించడంతో, ఆ దుస్థితి దేశమంతా విస్తరిస్తోంది.

వాయు కాలుష్యానికి, వాతావరణ మార్పులకు దగ్గర సంబంధం ఉన్న విషయాన్ని ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్లకు ఎర్రతివాచీలు పరుస్తున్న ప్రభుత్వాలు దేశ వ్యాప్త వాయు కాలుష్యంలో 51 శాతానికి పరిశ్రమలు వెదజల్లే విష వాయువులే కారణమని తెలిసి నియంత్రణకు చర్యలు తీసుకోవడం లేదు, ప్రజా రవాణా వ్యవస్థను మెరుగు పరచడం ద్వారా వ్యక్తిగత వాహనాల వినియోగాన్ని తగ్గించే అవకాశం ఉన్నప్పటికీ స్పందన శూన్యం. స్వర్ణాంధ్ర విజన్ 2047 పేరుతో మన రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన పలు పాలసీల్లోనూ కాలుష్య నియంత్రణ చర్యల ప్రస్తావన లేకపోవడం తీవ్రమైన లోపం! కార్పొరేట్ల లాభాల కోసం సామాన్యుల ప్రాణాలను సమిధలుగా చేసే ఈ తరహా విధానాలను ప్రభుత్వాలు ఇప్పటికైనా విడనాడాలి. తక్షణం కాలుష్య నియంత్రణకు చర్యలు చేపట్టాలి. అడవులను పరిరక్షించడంతో పాటు, వీలైన అన్ని ప్రాంతాల్లోనూ చెట్లను పెంచాలి. ఈ తరహా చర్యలే కాలుష్య కోరల నుండి ప్రజానీకాన్ని కాపాడుతాయి.

## సుపరిపాలనలో తొలి అడుగు ( నల్లప రెడ్డి శ్రీనివాసులు రెడ్డి కాలనీ వాసులు) తెలుగుదేశం పార్టీ నాయకులు



కోవూరు (పలనాడు జ్యోతి) జూలై 17 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరునియోజకవర్గం కోవూరు మండలం కోవూరు గ్రామంలో నల్లపరెడ్డి శ్రీనివాసులు కాలనీ లో కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సుపరిపాలన తొలి అడుగు ఇంటిటీ తెలుగు దేశం కార్యక్రమం లో కోవూరు ఏమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపాల్గొన్నారు తెలుగు పార్టీ నాయుకులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామంలోని గడప గడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రతి కుటుంబ సభ్యులను తెలుసుకుని ఏదైనా కుటుంబంలో పథకాల అమలులో అవకతవకులు ఉన్నట్లయితే వారికి తగు సూచనలు ఇచ్చారు ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## సుపరిపాలనలో తొలి అడుగు ( నందల గుంట కాలనీ వాసులు) తెలుగుదేశం పార్టీ నాయకులు



కోవూరు (పలనాడు జ్యోతి) జూలై 17 శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కోవూరునియోజకవర్గం కోవూరు మండలం కోవూరు గ్రామంలో ఉన్న నందల గుంట కాలనీ వాసులు లో కోవూరు నియోజకవర్గ శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి సుపరిపాలన తొలి అడుగు ఇంటిటీ తెలుగు దేశం కార్యక్రమం లో కోవూరు ఏమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపాల్గొన్నారు తెలుగు పార్టీ నాయుకులు మరియు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు గ్రామంలోని గడప గడపకు తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు గురించి ప్రతి కుటుంబ సభ్యులను తెలుసుకుని ఏదైనా కుటుంబంలో పథకాల అమలులో అవకతవకులు ఉన్నట్లయితే వారికి తగు సూచనలు ఇచ్చారు ల ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

# మనసులో మాట

## ఆదివాసీల అమ్మ!



వృత్తిరీత్యా ఆమె ఒక ఉపాధ్యాయురాలు. కానీ ఆదివాసీలకు ఆమె అమ్మగా మారారు. ఓవైపు బడిలో పాఠాలు బోధిస్తూనే, అడవి బిడ్డల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్నారు ఆదిలాబాద్ జిల్లా మానవహక్కుల వేదిక అధ్యక్షురాలు ఆత్రం సుగుణ. ఆదివాసీల హక్కుల గొంతుగా ఆమె ప్రయాణం ఎలా మొదలైందో 'నవ్య'తో పంచుకున్నారు. ఆ విశేషాలు ఆమె మాటల్లోనే...

'మాది కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (యూ) మండలంలోని పుల్లార అనే మారుమూల గిరిజన గ్రామం. నా చిన్నతనమంతా మా అమ్మమ్మ వాళ్ల ఊరైన మంచిర్యాల జిల్లా జన్నారం మండలం తిమ్మాపూర్‌లోనే గడిచింది. అక్కడికి సమీపంలోని తపాలపూర్ లో 10వ తరగతి వరకు చదువుకున్నా. నా 13వ ఏటనే ములిమడుగు (కొమ్ముగూడెం) గ్రామానికి చెందిన ఆత్రం భుజంగరావుతో వివాహం జరిగింది. ఆ తర్వాత నా భర్త ప్రోత్సాహంతో ఎంఏ. బీఈడీ చదివాను. 2008లో టీచర్ ఉద్యోగం వచ్చింది. ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా ఉట్నూర్ ప్రభుత్వ పాఠశాలలో సోషల్ సబ్జెక్టు బోధిస్తున్నా! అదంతా ఏజెన్సీ ప్రాంతం కావడంతో ఆదివాసీల బాధలను అతి దగ్గర నుంచి చూశాను. అప్పటి నుంచి వారి కోసం ఏదైనా చేయాలన్న తపన నాలో మొదలైంది. ఉపాధ్యాయురాలుగా బాధ్యతగా నిలబడి.... వారి హక్కుల కోసం కలబడేందుకు సిద్ధమయ్యాను.

ఆ సంఘటన నన్ను కదిలించింది1995లో మా గ్రామ వన సంరక్షణ సమితి (వీఎస్ఎస్)లో సభ్యురాలిగా పని చేశా. అప్పుడే అందరితో కలిసి అడవి భూముల్లో మొక్కలు నాటి సంరక్షించాం. మాఊరికి చెందిన కొందరు ఆదివాసులు అడవిలోని చెట్లను నరికి పోడు వ్యవసాయం చేసుకునేవారు. పోడు సాగు చేస్తున్నందుకు అటవీ శాఖాధికారులు వారిని అరెస్టు చేసి తీసుకెళ్లారు. దీంతో మా గ్రామంలో ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణం ఏర్పడింది. బతికేందుకే భూమిని సాగు చేసుకుంటున్న ఆదివాసీలను అధికారులు అడ్డుకోవడం ఏమిటి? అనే ప్రశ్న నన్ను వెంటాడింది. ఆ ప్రశ్న నన్ను వారి హక్కుల కోసం పోరాడేలా చేసింది.

అప్పుడే ఎంపీటీసీ ఎన్నికలు వచ్చాయి. ఆ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచాను. తరువాత బీడీ కార్మికుల సంఘం అవ్వాల్ కమిటీలోనూ పని చేశాను. ఆ తర్వాత తెలంగాణ ఐక్య కార్యాచరణ సమితి జిల్లా అధ్యక్షురాలిగా తెలంగాణ యునైటెడ్ ఫ్రంట్ జిల్లా చైర్మన్‌గా, ఆదివాసీ మహిళా సంఘం రాష్ట్ర కార్యదర్శిగా పనిచేశా. ప్రస్తుతం టీపీటీఎఫ్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలిగా పని చేస్తూ ఆదివాసీల సమస్యలను పరిష్కరించడం కోసం కృషి చేస్తున్నాను. భార్యాభర్తల గొడవలు మొదలుకొని భూ సమస్యల పరిష్కారం, మద్యపాన నిషేధం.. ఇలా స్థానిక మహిళలతో కలిసి ఎన్నో ఉద్యమాలు చేశాను. నా సేవలను గుర్తించిన తేనా (తెలంగాణ ఎన్ఆర్ఐ అసోసియేషన్) ప్రశంసా పత్రంతో పాటు రూ.50వేల నగదును అందించింది. ఆ మొత్తాన్ని నేరుగా పేద గర్భిణులకే అందించాను. ఆదివారం, సెలవు దినాల్లో మారుమూల గ్రామాల్లోకి వెళ్లి ఆదివాసీల సమస్యలు తెలుసుకుంటూ సాధ్యమైనంత వరకు పరిష్కారం చూపిస్తున్నాను. లాక్‌డౌన్ సమయంలో ఆకలితో అలమటిస్తున్న గిరిజనులకు ఆహార వస్తువులను సరఫరా చేశా. కనీసం మంచి నీటి సౌకర్యం లేక మూత్రపిండాల వ్యాధులతో బాధపడు తున్న వారికి అండగా నిలిచాను. 35మంది అనాథ పిల్లలను హైదరాబాద్ లోని దుండిగల్ స్ఫూర్తి స్వచ్ఛంద సంస్థ నిర్వహిస్తున్న పాఠశాలలో చేర్పించాను. టైగర్ జోన్‌లో ఉన్న ఆలీనగర్, దొంగపల్లి, రాంపూర్, మైసంపేట్, గండిగోపాల్‌పేట్ గ్రామాల్లో పర్యటించి ప్రజల్లో ధైర్యాన్ని నింపాను.

తప్పును ఎత్తి చూపితే తప్పంటున్నారుప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి పనుల్లో జరుగుతున్న అవినీతిని ఎత్తి చూపితే తప్పంటున్నారు. సాటి మనిషిగా పేద ప్రజలకు సేవ చేయడం తప్పెలా అవుతుంది? ఇప్పటికే తెలంగాణ ఉద్యమం, ఆదివాసీలతో కలిసి పోరాటాలు చేసినందుకు కేసులు పెట్టారు. ఇప్పుడు దేశద్రోహం కేసును పెట్టి పూర్తిగా నా గొంతును నొక్కాలని చూస్తున్నారు. సామాజిక న్యాయం, ఆదివాసీల హక్కుల కోసం పోరాటం చేయకుండా నన్ను అడ్డుకుంటున్నారు. నాకు మావోయిస్టులతో సంబంధాలు ఉన్నాయని అంటున్నారు. దీనిని రుజువు చేస్తే నా కుటుంబమంతా ఎలాంటి శిక్షకైనా సిద్ధంగా ఉన్నాం. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం వాస్తవ విషయాలను తెలుసుకుంటే మంచిదని భావిస్తున్నా. ఆదివాసీల అమ్మ!ఆయనే నాకు స్ఫూర్తి!మానవహక్కుల కోసం తన జీవితాన్నే ధారపోసిన బాలగోపాల్ నాకు స్ఫూర్తి. ఆయనతో పాటు ప్రొఫెసర్ బుర్ర రాములు నాకు ఆదర్శం. ఆదిలాబాద్ ఏజెన్సీలో వైద్య సేవలు మెరుగు పడడానికి బాలగోపాల్ ఎంతో కృషి చేశారు. ఆయన చొరవతోనే మారుమూల గ్రామాల్లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ఏర్పడ్డాయి. ఆదివాసీల గుండెకాయలాంటి జీవో నెంబర్ 3 రావడానికి ఆయనే కారణం. ఆదివాసీ సమాజానికి బాలగోపాల్ ఎంతో చేశారు. ఆయన స్ఫూర్తిగా ముందుకు సాగుతున్నాను."




## షాహీ నవాబీ బిర్యానీ



కావలసినవి : బాసుమతి- అరకిలో (సగం ఉడికించినవి), బోన్‌లెస్ మీట్- ఒక కిలో (బాగా కడిగి, ముక్కలుగా కట్ చేయాలి), పెరుగు-500 గ్రాములు, అల్లంవెల్లుల్లి పేస్టు- నాలుగు నుంచి ఆరు టీస్పూన్లు, పచిమిర్చి-నాలుగు, పెద్ద ఉల్లిపాయలు-10 (ముక్కలుగా), నిమ్మరసం-పావు కప్పు, కారం-అర టీస్పూను, సాజీరా-కొద్దిగా, కొత్తిమీర, పుదీనా తరుగు-ఒక్కొక్కటీ గుప్పెడు, కుంకుమపువ్వు, యాలకులు, దాల్చినచెక్క-కొద్ది కొద్దిగా, శాఫ్రాన్ రంగు నీళ్లు- మూడు చుక్కలు, లవంగాలు-రెండు, నూనె- రెండు కప్పులు, నెయ్యి- రెండు టీస్పూన్లు, ఉప్పు- తగినంత.

తయారీవిధానం : మటన్‌ముక్కల్లో అల్లంవెల్లుల్లి పేస్టును వేసి బాగా కలిపి గంటపాటు నాననివ్వాలి. ఊతరిగిపెట్టుకున్న ఉల్లిపాయలను తక్కువ మంటపై బ్రౌన్ ర ంగులోకి వచ్చేవరకూ వేగించి రెడీగా పెట్టుకోవాలి. ఉల్లిపాయముక్కలు చల్లారిన తర్వాత బాగా మెత్తగా చేయాలి. నానబెట్టిన మటన్ ముక్కల్లో వేగించిన ఉల్లిపాయల పేస్టు (మూడొంతుల మేర), పెరుగు, కారం, దాల్చినచెక్క, పచ్చిమిర్చి పేస్టు, యాలకులు, సాజీరా, కొత్తిమీర తరుగు, లవంగాలు, శాఫ్రాన్ రంగు నీళ్లు, పుదీనా తరుగు, తగినంత ఉప్పు అన్నీ వేసి ఈ మిశ్రమాన్ని బాగా కలపాలి. కొద్దిగా నీళ్లల్లో ఒక చెంచా ఉప్పు, దాల్చినచెక్క, లవంగం, యాలకులు, పుదీనా, కొత్తిమీర తరుగు వేసి మసాలా నీళ్లు ప్రిపేర్ చేసుకోవాలి. పెద్ద పాత్ర తీసుకుని అందులో సగం ఉడకబెట్టిన బాసుమతి బియ్యాన్ని ఒక పొరలా వేయాలి. కుంకుమపువ్వు, నిమ్మరసం, నెయ్యి, మిగిలిన వేగించిన ఉల్లిపాయ పేస్టును ఆ పొరపై వేయాలి. దానిమీద నానబెట్టిన మటన్ ముక్కల్ని పరచాలి. మటన్ ముక్కలపై మిగిలిన సగం ఉడికిన బియ్యాన్ని పొరలా వేయాలి. ఈ పొరపై మసాలా నీళ్లను చల్లాలి. తర్వాత ఆ గిన్నెపై మూతపెట్టి దాన్ని తవామీద ఉంచి స్టవ్ మీద సన్నని మంటపై ఉడికించాలి. పదిహేను నిమిషాల తర్వాత స్టవ్‌పై నుంచి పాత్రను దించాలి. దానిపై కొత్తిమీర, పుదీనాతరుగును చల్లి నిమ్మకాయ చెక్కలతో అలంకరిస్తే 'షాహీ నవాబీ బిర్యానీ' రెడీ.

# ఆయుష్

## క్యాన్సర్ పరీక్షలు చేయించుకోవలసిందే!




క్యాన్సర్‌ను ఎంత ముందుగా గుర్తిస్తే అంత తేలికగా నయం చేయవచ్చు. అయితే క్యాన్సర్‌ను గుర్తించడంలో రెండు అంశాలు ఎంతో కీలకం. అవి.. 1. క్యాన్సర్ వ్యాధి ముందస్తు లక్షణాల గురించి తెలుసుకోవడం 2. స్క్రీనింగ్.


1) ముందస్తు లక్షణాలు: గడ్డలు, అసాధారణ రక్తస్రావం, దీర్ఘకాలం పాటు అజీర్తి మొదలైనవి క్యాన్సర్ ముందస్తు లక్షణాల్లో కొన్ని. రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్, నోటి, పెద్ద పేగు క్యాన్సర్‌లను ఈ లక్షణాల ద్వారా ముందుగానే గుర్తించవచ్చు. 2) స్క్రీనింగ్: ఆరోగ్యవంతమైన వ్యక్తుల్లో నిగూఢంగా ఉన్న క్యాన్సర్‌ను స్క్రీనింగ్‌తో గుర్తించవచ్చు. లక్షణాలు బయటపడని వ్యక్తుల్లో నిర్వహించే సాధారణమైన, సులభమైన పరీక్ష ఇది.

వీరికి క్యాన్సర్ ముప్పుపొగ తాగడం, పొగాకు నమలడం(జర్దా, పాన్ మసాలా, గుట్కా) అలవాట్లు ఉన్నవారుమద్యానికి బానిసలైనవారు, కాలేయ వ్యాధులు కలిగినవారువ్యాయామం చేయనివారు, కొవ్వు పదార్థాలు ఎక్కువగా తీసుకునేవారు, ఊబకాయులు పీచు పదార్థం తక్కువగా, మసాలాలు ఎక్కువగా తినేవారుమహిళలకు క్యాన్సర్ పరీక్షలు తప్పనిసరి40 ఏళ్లు దాటిన మహిళలు ఏడాదికోసారి వైద్యుల సహాయంతో రొమ్ము పరీక్ష, మామోగ్రామ్ పరీక్ష చేయించుకోవాలి. 20 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు మహిళలు మూడేళ్లకోసారి వైద్యులతో రొమ్ము పరీక్ష చేయించుకోవాలి. 20 ఏళ్లు నిండిన మహిళలు, కణుతులు, గడ్డల కోసం ఇంటి దగ్గరే రొమ్ములు పరీక్షించుకుంటూ ఉండాలి.

సెక్స్‌లో పాల్గొనడం మొదలుపెట్టిన మూడేళ్ల నుంచి గర్భాశయ ముఖద్వారానికి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకుంటూ ఉండాలి. సాధారణ పి.ఎ.పి పరీక్షా పద్ధతిలో ఏడాదికోసారి స్క్రీనింగ్ చేయించుకోవాలి. లిక్విడ్ బ్రెస్ట్ పి.ఎ.పి పరీక్ష రెండేళ్లకోసారి చేయించుకుంటే సరిపోతుంది. 30 ఏళ్లు పైబడిన వాళ్లు, మూడేళ్లకోసారి పి.ఎ.పి పరీక్ష, హెచ్.పి.వి డిఎన్ఎ పరీక్ష చేయించుకుంటే మంచిది. కానీ హెచ్.ఐ.వి ఉన్నవారు, అవయవ మార్పిడి, కీమోథెరపీ చేయించుకున్నవారు, మత్తుపదార్థాలకు బానిసలైనవారిలో రోగనిరోధకశక్తి తక్కువగా ఉంటుంది కాబట్టి ప్రతి ఏడాదీ పైన చెప్పిన పరీక్ష చేయించుకోవాలి. పదేళ్లు నిండిన ఆడపిల్లలకు, 46 ఏళ్ల లోపు మహిళలకు సర్వైకల్ క్యాన్సర్ వ్యాక్సీన్ ఇప్పించడం వల్ల 90% ఈ వ్యాధి రాకుండా కాపాడుకోవచ్చు.

పురుషులకు సైతం...ఫ ప్రోస్టేట్ క్యాన్సర్: 60 ఏళ్లు నిండిన పురుషులు ప్రతి ఏడాదీ ప్రోస్టేట్ స్పెసిఫిక్ యాంటీజెన్ రక్తపరీక్ష, డిజిటల్ రెక్టల్ పరీక్ష చేయించుకోవాలి. కుటుంబంలో ఎవరికైనా ప్రోస్టేట్ క్యాన్సర్ ఉన్నట్లయితే, 40 ఏళ్ల వయసు నుంచే ప్రోస్టేట్ స్క్రీనింగ్ చేయించుకోవాలి.

## విటమిన్ సప్లిమెంట్లు ఎవరికి?



విటమిన్ సప్లిమెంట్లు ఎవరికి?అన్నపూర్ణ మ్యారేజెస్ వరల్డ్ వైడ్‌గా తెలుగు వారు ఎక్కడున్నా అన్ని కులముల వారికి పెళ్లి సంబంధములు కుదర్చడంలో టాప్ పొజిషన్సంఎఎ 93979 79750కొవిడ్ పాండమిక్ సమయంలో విటమిన్ డి, జింక్‌లతో రోగనిరోధకశక్తిని పెంచుకోవచ్చనే విషయం ప్రచారంలోకి వచ్చిన తర్వాత, అవసరం ఉన్నా, లేకపోయినా విటమిన్ సప్లిమెంట్ల వాడకం ఊపందుకుంది. అయితే కొన్ని ప్రత్యేకమైన సందర్భాల్లోనే అదనపు సప్లిమెంట్లు అవసరమవుతాయి.

ఆరోగ్యకరమైన వ్యక్తుల్లో ఆహారం ద్వారా, అంతర్గతంగా ఉత్పత్తవడం ద్వారా విటమిన్లు శరీర జీవక్రియలకు తోడ్పడుతూ ఉంటాయి. కాబట్టే ప్రతి ఒక్కరూ సమతులాహారం తీసుకోవాలని వైద్యులు చెప్తూ ఉంటారు. అయితే అదనంగా విటమిన్లను సప్లిమెంట్ల రూపంలో తీసుకోవడం వల్ల గుండె జబ్బులు, కేన్సర్లు, జ్ఞాపకశక్తి క్షీణించడం లాంటి దీర్ఘకాలిక రుగ్మతల నుంచి రక్షణ పొందే అవకాశం ఉండదనే విషయం గుర్తు పెట్టుకోవాలి. కాబట్టి ఏదైనా వ్యాధి నుంచి కోలుకుంటున్న క్రమంలో వైద్యులు సూచించిన మేరకు మాత్రమే విటమిన్ సప్లిమెంట్లను వాడుకోవాలి. అయితే పోషకాహార లోపానికి గురయ్యే కొందరు వ్యక్తులకు ఈ సప్లిమెంట్ల అవసరం ఉంటుంది. వాళ్లు ఎవరంటే...

పెద్దలు: సరిగా భోంచేయలేని వాళ, అజీర్తి కలిగి ఉండేవాళ్లు, పోషక శోషణ శక్తి తగ్గిన పెద్దలు సప్లిమెంట్లు తీసుకోవాలి. గర్భిణులు: గర్భంలో బిడ్డ ఆరోగ్యంగా, ఎటువంటి అవయవ లోపాలు లేకుండా ఆరోగ్యంగా పెరగడం కోసం...పిల్లలు, టీనేజర్లు: పోషకాహార లోపంతో బాధపడే పిల్లలు, టీనేజర్లుమందుల వాడకం: యాంటి బయాటిక్స్, రక్తపోటు, ఛాతీలో మంట, పార్కిన్‌సన్స్ వ్యాధికి మందులు వాడుతున్న వాళ్లు.వెయిట్ లాస్: ఏదైనా సర్జరీ తదనంతరం లేదా వెయిల్ లాస్‌లో భాగంగా పరిమిత ఆహారం తీసుకునేవాళ్లు. ఆరోగ్య సమస్యలు: అల్సరేటివ్ కొల్లైటస్ లేదా సిలియాక్ డిసీజ్ ఉన్నవాళ్లు.

# అంతర్యామి

## తరగని శుభాలిచ్చే పర్వం



వైశాఖ శుద్ధ తదియ.... అక్షయ తృతీయ. ఇది మహిమాన్వితమైన పర్వదినం. మన సంకల్పాలన్నిటినీ 'అక్షయం'గా అంటే తరిగిపోనివిగా చేసే శుభదినం. అక్షయ తృతీయ ప్రత్యేకతను భవిష్య, శివ పురాణాలు శ్లాఘించాయి. ప్రతి యుగం ఒక్కొక్క పవిత్రమైన రోజున ప్రారంభమైనట్టు జ్యోతిష శాస్త్రం చెబుతోంది. కృతయుగం వైశాఖ శుద్ధ తదియ నాడు, త్రేతాయుగం కార్తీక శుద్ధ నవమినాడు, ద్వాపర యుగం భాద్రపద బహుళ త్రయోదశి నాడు, కలియుగం మాఘ బహుళ అమావాస్య నాడు ఆరంభమయ్యాయని పేర్కొంటోంది. అక్షయ తృతీయ పర్వాన్ని కృతయుగం నాటి నుంచే జరుపుకొంటున్నారని పురాణాలు చెబుతున్నాయి. ఆ యుగంలో ధర్మదేవత నాలుగు పాదాల మీద నడిచిందనీ, జన బాహుళ్యం సకల సౌభాగ్యాలనూ అక్షయంగా అనుభవించారనీ పురాణ కథలు పేర్కొంటున్నాయి. తరగని శుభాలిచ్చే పర్వంసింహగిరిపై చందనస్వామిగా...అక్షయ తృతీయ ప్రాముఖ్యతను భాగవత పురాణం వివరించింది. అది ప్రహ్లాద చరిత్రకు సంబంధించినది. ప్రహ్లాదవరదుడైన శ్రీ వరాహ లక్ష్మీ నారసింహుడు ఎంతో కాలం పాటు సింహాచల క్షేత్రంలో పూజలు అందుకున్నాడు. ఆ తరువాత ఆరాధనలు లేక... విగ్రహాలు పుట్టలలో కనుమరుగైపోయాయి. తదనంతర కాలంలో షట్చక్రవర్తులలో ఒకరైన పురూరవుడు వ్యాహ్యాళికి వెళుతున్న సమయంలో అతని రథం వినువీధిలో ఆగిపోయింది. కారణం తెలుసుకున్న చక్రవర్తి... సింహగిరి మీద ఉన్న పుట్టను తొలగించి, అర్చా మూర్తులను అభిషేకించి, ఆలయం నిర్మించాడు. పురూరవుడి భక్తి శ్రద్ధలకు మెచ్చిన శ్రీహరి అక్షయ తృతీయ రోజున అతడికి దర్శనం ఇచ్చి.... "ఈ ఒక్క రోజునే నా నిజరూప దర్శనం లభిస్తుంది. అర్చామూర్తుల చుట్టూ తొలగించిన పుట్టమన్ను ఎంత బరువు ఉందో... అంత బరువున్న చందనాన్ని ఏడాదిలో మిగిలిన కాలమంతా నా విగ్రహానికి పూయాలి" అని ఆదేశించాడు. ఆ పుట్ట మన్ను బరువు పన్నెండు మణుగులు. కాలక్రమంగా ఈ పద్ధతిలో కొంత మార్పు జరిగింది. అక్షయ తృతీయ, వైశాఖ, జ్యేష్ఠ, ఆషాఢ పౌర్ణమి తిథుల్లో... మూడేసి మణుగుల బరువున్న చందనాన్ని పూస్తారు. ఈ కారణంగా సింహాచలాధీశుడు ఏడాదంతా చందనం పూతలో ఉంటాడు. భారతదేశంలోని సుప్రసిద్ధమైన 32 నారసింహ క్షేత్రాల్లో సింహాచలం ఒకటి. అక్షయ తృతీయ రోజున ఇక్కడ చందనోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుంది. ఆ రోజున నారసింహుని నిజరూప దర్శనానికి దేశమంతటి నుంచీ భక్తులు విచ్చేస్తారు. స్వామిను దర్శించుకొని, అక్షయమైన అనుగ్రహాన్ని పొందుతారు.

రథాలకు అంకురార్పణ...నీల మాధవుడే సింహాచలాధీశుడనీ, అతడే పూరీలో జగన్నాథుడిగా ప్రభవించాడనీ ఒడిశా వాసుల విశ్వాసం. పూరీ క్షేత్రంలో ఆషాఢ శుద్ధ విదియ రోజున రథోత్సవం జరుగుతుంది. ఆలయంలోని మూలవిరాట్టులైన జగన్నాథ, సుభద్ర, బలభద్రుల కోసం... మూడు వేర్వేరు రథాలను నిర్మించడానికి అంకురార్పణ అక్షయ తృతీయనాడు జరుగుతుంది. రథోత్సవం నాటికి రథాలను సర్వాంగసుందరంగా తీర్చిదిద్దుతారు.

# మున్సిపల్ కార్మికులకు జీతాలు పెంచుతారా? లేదా!

తాడేపల్లి రూరల్ : మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీవో నెంబర్ 36 ప్రకారం జీతాలు పెంచాలని, ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం, కొలనుకొండ జాతీయ రహదారి వద్ద గురువారం మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ, ఏపీ మున్సిపల్ కమిషనర్ రాష్ట్ర కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ధర్నాకు పిలుపునిచ్చిన నేపథ్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులు మండే ఎండ ను సైతం లెక్క చేయకుండా, వేలాదిగా తరలివచ్చారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాను అడ్డుకునేందుకు పోలీసులు భారీ సంఖ్యలో జాతీయ రహదారి వద్ద మోహరించారు. తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని, జీవో నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపచేయాలని పెద్ద ఎత్తున కార్మికులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ ఏడాది కాలంగా ఎన్నికలకు ముందు మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అనేక ఆందోళనలు, ప్రదర్శనలు, ధర్నాలు చేసినప్పటికీ ముఖ్యమంత్రి, సంబంధిత మున్సిపల్ శాఖ మంత్రి మున్సిపల్ కార్మికుల సమస్యను పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన మండిపడ్డారు. 11 వేల సంతకాల సేకరణతో, 7000 పోస్ట్ కార్డుల వినతులతో రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవిన్నవించుకున్న సమస్యలు పరిష్కారం చేయలేదన్నారు. రెక్కలు ముక్కలు చేసుకుని, ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పరిసరాలను, వీధులను శుభ్రం చేస్తూ సేవ చేస్తున్న మున్సిపల్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వడం లేదన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా పెడచెవిన పెట్టిన నేపథ్యంలో మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు సమ్మె బాట పట్టాల్సి వచ్చిందన్నారు. సంక్షేమ పథకాలపై రాష్ట్ర ముఖ్యమంత్రి చేసిన ప్రకటనలో మున్సిపల్ కార్మికుల ప్రస్తావనలేదని ఆయన మండిపడ్డారు. పట్టణ ప్రాంతాలలో 12000, గ్రామీణ ప్రాంతాలలో పదివేలకు పైబడి వేతనాలు పొందుతున్నారని నెపంతో మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికులకు సంక్షేమ పథకాలు కోత విధించడం అన్యాయమని ఆయన అన్నారు. మున్సిపల్ కార్మికులు సమ్మె చేయడానికి రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఆయన ఎద్దేవ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి మున్సిపల్ కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉన్నారని సమస్యలను పరిష్కరించకుండా దాటవేశారన్నారు. మున్సిపల్ కార్మికుల గత సమ్మె సందర్భంగా రిటైర్మెంట్ బెనిఫిట్స్, దహన సంస్కారాలకు 15 వేల రూపాయల నుండి 20వేల రూపాయల వరకు పెంపు, ఎక్స్గ్రేషియా 5 లక్షల నుండి ఏడు లక్షల రూపాయలు పెంపు తదితర సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టత



ఇవ్వలేదని ఆయన అన్నారు. తల్లికి వందనం పథకం ఏ ఒక్క మున్సిపల్ ఇంజనీరింగ్, పారిశుద్ధ్య కార్మికుల బిడ్డలకు ఇవ్వకపోవడం అన్యాయం అన్నారు. వెంటనే జీవో నెంబర్ 36 ప్రకారం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు 21 వేల రూపాయల నుండి 24 వేల రూపాయలు పెంచాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్, సిఐటియు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు. జీవో ప్రకారం జీతాలు ఇవ్వకుంటే మున్సిపల్ కార్మికుల న్యాయమైన పోరాటం ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ విభాగం రాష్ట్ర కన్వీనర్ బి. ముత్యాలరావు, కో కన్వీనర్ ఎస్ జ్యోతి బస్,రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి జాన్ బాబు, కె శ్రీనివాసరావు, షేక్ సిలర్, పూనే పల్లి శ్రీనివాసరావు, నాగేంద్ర, ఏ టి ఎం నాగరాజు, ఆర్ వేణు, వెంకట్రావ్, మల్లిఖార్జున రావు, సుబ్బారాయిడు, యన్ బాబు రావు, తాడేపల్లి పట్టణ సి ఐ టీ యు నాయకులు వేముల దుర్గారావు, బూరుగ వెంకటేశ్వర్లు, రాజధాని సి ఐ టీ యు నాయకులు యం రవి, మంగళగిరి సి ఐ టీ యు నాయకులు ఎస్ ఎస్ చెంగయ్య, తాడేపల్లి మండల సి ఐ టీ యు నాయకులు దొంతి రెడ్డి వెంకట రెడ్డి, పల్లె కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

ఒకటి రెండ్రోజులలో కార్మికుల అనుకూల ప్రకటన

మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల కు అనుకూలంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటన చేస్తుందని, పట్టణభివృద్ధి పుర పరిపాలన శాఖ జాయింట్ డైరెక్టర్ మూర్తి, అసిస్టెంట్ డైరెక్టర్ వెంకట్రామయ్య లు ధర్నా కు వెళ్తున్న కార్మికుల వద్దకు వచ్చి చెప్పారు. ప్రస్తుతం మున్సిపల్ శాఖ మంత్రి, సంబంధిత అధికారులు ఢిల్లీ వెళ్లారని, కార్మికుల శ్రమ వలన స్వచ్ఛ అవార్డు వచ్చిందని తెలిపారు. ఒకటి రెండ్రోజులలో జీతాల పెంపు ప్రకటన వస్తుందన్నారు

# 'పోస్టల్' సేవలను వినియోగించుకోవాలి : మంత్రి పెమ్మసాని

రాజోలు:పలనాడు జ్యోతి: ప్రజలకు పోస్టల్ శాఖ అందిస్తున్న విలువైన సేవలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బ్యాంకులకు దీటుగా పోస్టల్ సేవలు వినియోగదారులకు అందుబాటు లోకి తెస్తున్నామని కేంద్ర గ్రామీణాభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గురువారం రాజోలులో రూ. 2.27 కొట్ల రూపాయలతో నిర్మితమైన నూతన హెడ్ పోస్టాపిస్ ను అమలాపురం ఎంపి హరిష్ మదూర్, రాష్ట్ర మంత్రి డోలా వీరాంజనేయస్వామి, స్థానిక ఎంఎల్ఏ దేవ వరప్రసాద్ లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆర్థిక లావాదేవీలు ఇకపై పోస్టల్ సేవల ద్వారా ఇంటి నుండి జరుపుకునే విధంగా ఆధునిక మార్పులకు శ్రీకారం చుట్టామని తెలిపారు. వ్యాపారులు తమ ఎగుమతులను దేశంలో



ఎక్కడికైనా పంపేలా పోస్టల్ శాఖ విస్తృతస్థాయి సేవలు అందిస్తోందన్నారు. ప్రైవేటు కొరియర్ ద్వారా వ్యాపారులకు తమ ఎగుమతులకు భద్రత ఉండదని, అదే తమ శాఖ ద్వారా వస్తువులకు బీమా సౌకర్యం కూడా ఉంటుందని చిప్ పోస్ట్ మాస్టర్ జనరల్ డ.పి.శ్రీదేవి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్సిలు రాజశేఖరం, సూర్యనారాయణ, ఇజ్రాయిల్, అమలాపురం ఎంఎల్ఏ అయితాబత్తుల ఆనందరావు, మాజీ ఎంఎల్ఏ మానేపల్లి అయ్యాజీవేమా, పెద్దపురం టిడిపి పరిశీలకులు బోళ్ల వెంకటరమణ, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి పలువురు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేని కలిసిన వెయిట్ లిఫ్టర్ రెడ్డి భవాని

విజయనగరం కోట :పలనాడు జ్యోతి: ఏషియన్ యూత్ జూనియర్ నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్షిప్ పోటీల్లో మూడు గోల్డ్ మెడల్స్ సాధించిన విజయనగరం మండలం కొండకరకం గ్రామానికి రెడ్డి భవాని ఈరోజు స్థానిక ఎమ్మెల్యే పూసపాటి అది విజయలక్ష్మి నుంచి కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోల్డ్ మెడలను అందుకొని ఆమెలో వేసి అభినందించారు. అనంతరం మాట్లాడుతూ భవిష్యత్తులో మరింత ఉన్నత స్థానాలకు ఎదిగి రాష్ట్రానికి దేశానికి మరింత పేరు ప్రతిష్టలు తేవాలని అన్నారు. అదేవిధంగా తమకు కావలసిన వెయిట్ లిఫ్టింగ్ సామాగ్రి ఏమి కావాలో చెప్తే



సమకూర్చడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఏదైనా కంపెనీ కి చెప్పి సపోర్ట్ అందించడానికి తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కొండకరకాం మాజీ సర్పంచ్ పాండ్రింకి గౌర నాయుడు, మాజీ ఎంపిటిసి రాంబాబు, కోచ్ జి. ఆనంద్, విజయనగరం మండల పార్టీ అధ్యక్షులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలి నాయుడు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ, వరప్రసాద్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# చీరాల మున్సిపల్ నూతన వైస్ చైర్మన్ గా పొత్తూరి సుబ్బయ్య

చీరాల:పలనాడు జ్యోతి:చీరాల మున్సిపల్ నూతన చైర్మన్ గా మించాల సాంబశివరావును కౌన్సిలర్ అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంగతి అందరికీ తెలిసిందే. అయితే గురువారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ లోజరిగిన నూతన వైస్ చైర్మన్ ఎంపిక ప్రక్రియ కొనసాగింది. ఈ ప్రక్రియలో వైస్ చైర్మన్ గా 14వ వార్డు కౌన్సిలర్ పొత్తూరి సుబ్బయ్యను కౌన్సిర్లు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకోవడంజరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య మాట్లాడుతూ మరో వైస్ చైర్మన్ ను త్వరలో ఎన్నుకోవడం జరుగుతుందనిఅన్నారు. ఈ ఎన్నిక ఎక్స్ఆఫీషియోగాఉన్న ఎమ్మెల్యే ఎంఎంకొండయ్య ఆధ్వర్యంలోజరిగింది. అనంతరంప్రొసిడింగ్ అధికారిగా ఉన్న ఆర్డీఓచంద్రశేఖర్ నాయుడు, ఎన్నికలఅధికారి వ్యవహరించిన జిల్లా రెవెన్యూ అధికారిగంగాధర్ గౌడ్లు నూతనంగాఎన్నికైన వైస్ చైర్మన్లకు నియామక పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు.

# పొట్టి నిక్కరులో అందాల వేదిక



2006 నుంచి సినిమా ప్రపంచంలో కొనసాగుతున్న అందాల వేదిక మొదట్లోనే క్యూట్ హీరోయిన్ గా మంచి గుర్తింపును అందుకుంది. అంతేకాకుండా వచ్చిన కొత్తలోనే ఈ బ్యూటీ విభిన్నమైన తరహాలో సినిమాలు చేసుకుంటూ తనకంటూ ఒక ప్రత్యేకమైన క్రేజ్ అందుకుంది. కేవలం మాస్ కమర్షియల్ సినిమాలో మాత్రమే కాకుండా హారర్ సినిమాలు కూడా చేసింది. ముఖ్యంగా రాఘవ లారెన్స్ తో చేసిన ముని సినిమా ఆమెకు బాగా కలిసి వచ్చింది. ఇక తర్వాత వెనక్కి తిరిగి చూసుకోకుండా తమిళ్ తెలుగు అలాగే కన్నడ చిత్ర పరిశ్రమలో వరుసగా అవకాశాలు అందుకుంది. ఆమె కెరీర్ లో పెద్దగా స్టార్ హీరోలతో సినిమాలు చేయకపోయినప్పటికీ కూడా మీడియం రేంజ్ హీరోలతో మాత్రం బాగానే వర్క్ చేసింది. ఇక తెలుగులో అయితే బాణం సినిమాతోనే మంచి నటిగా గుర్తింపు అందుకుంది. అప్పట్లో మాత్రం చాలా క్యూట్ లుక్ తో ఆకట్టుకునేది. కానీ ఇప్పుడు మాత్రం వేదిక పూర్తిస్థాయిలో తన స్టైల్ ను మార్చేసింది. గ్లామరస్ బ్యూటీల నుంచి పోటీ ఎక్కువ రావడంతో ఆమె కూడా గ్లామర్ డోస్ పెంచే ప్రయత్నం చేస్తుంది. మూడు పదుల వయసు దాటినా కూడా ఇంకా 16 ఏళ్ల అమ్మాయి తరహాలోనే కనిపిస్తూ ఉంటుంది. ఇక రీసెంట్ గా అమ్మడు అలాగే పొట్టి జీన్స్ నిక్కర్ లో చాలా అందంగా కనిపించింది. గతంలో బికినీ అందాలతో కూడా మైమరిపించిన బ్యూటీ ఇప్పుడు ఈ లుక్ లో మాత్రం చాలా ఘాటుగా ఉంది అంటూ ఫాలోవర్స్ అయితే పాజిటివ్ గా స్పందిస్తున్నారు. ఇక వేదిక ప్రస్తుతం భాషతో సంబంధం లేకుండా ఇతర ఇండస్ట్రీలో కూడా సినిమాలు చేసుకుంటూ వెళుతోంది. ముఖ్యంగా కన్నడ తమిళ ఇండస్ట్రీలో ఆమెకు వరుసగా అవకాశాలు వస్తున్నాయి. ప్రస్తుతం అయితే తెలుగు తమిళ్ హిందీలో కలిపి మొత్తంగా 6 సినిమాలో అయితే చేస్తోంది. ముఖ్యంగా తమిళ్ తెలుగులో జంగిల్ అనే ఒక ద్విభాషా సినిమా కూడా చేస్తోంది. అలాగే కొన్ని హీరోయిన్ ఓరియంటెడ్ సినిమాలు చేయడానికి కూడా ఈ బ్యూటీ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.

# నివేదా నేచురల్ లుక్స్.. కుర్రాళ్లు క్లీన్ బౌల్డ్..!

కోలీవుడ్ అందాల భామ నివేదా పేతురాజ్ సినిమాలతో ఎంత సందడి చేస్తున్నా తన నో మేకప్ లుక్ తో ఫ్యాన్స్ ని అలరిస్తుంది. సాధారణంగా హీరోయిన్స్ వారి రియల్ ఫేస్ అదే నండి నో మేకప్ లుక్ ని చూపించడానికి ఇష్టపడరు. కానీ నివేదా మాత్రం అందుకు పూర్తిగా విరుద్ధం. తను షూటింగ్ టైం లోనే మేకప్ తో కనిపిస్తుంది మామూలు టైం లో మాత్రం నో మేకప్ అంటుంది. అంతేనా తన మేకప్ లెస్ పిక్స్ ని సోషల్ మీడియాలో షేర్ చేసి హంగామా చేస్తుంది. హీరోయిన్స్ ని ఎలాగైనా ఇష్టపడే వారి ఫ్యాన్స్ ఈ మేకప్ లెస్ ఫోటోస్ కూడా లైకులు కొట్టేస్తుంటారు. ఈ క్రమంలోనే నివేదా పేతురాజ్ ఈ మేకప్ లెస్ పిక్స్ కి సూపర్ క్రేజ్ ఏర్పడింది. లేటెస్ట్ గా అమ్మడు వైట్ అండ్ వైట్ నైట్ వేర్ లో క్యాజువల్ లుక్ తో ఫోటో షూట్ చేసింది. అలా సరదాగా దిగి తన సోషల్ మీడియాలో షేర్ చేసినట్టు ఉంది. ఇలా షేర్ చేసిందో లేదో అలా ఆమె ఫ్యాన్స్ వాటిని వైరల్ చేయడం మొదలు పెట్టారు. ప్రస్తుతం ఉన్న కథానాయికల్లో సూపర్ టాలెంట్ ఉన్న హీరోయిన్ గా నివేదా తనకు తగిన ఛాన్స్ లు అందుకుంటుంది. తన దాకా వచ్చిన ప్రతి అవకాశాన్ని కాదనకుండా చేస్తూ మెప్పిస్తున్న నివేదా పేతురాజ్ ప్రస్తుతం తెలుగులోనే దూసుకెళ్తుంది. ఆల్రెడీ కోలీవుడ్ లో తన టాలెంట్ చూపించిన అమ్మడు ఇప్పుడు టాలీవుడ్ లో తన సత్తా చాటుతోంది. సినిమాతోనే కాదు తన ఫోటో షూట్స్ తో కూడా తెలుగు ఆడియన్స్ కి మరింత దగ్గర అవుతుంది నివేదా పేతురాజ్. విశ్వక్ సేన్ హీరోగా వస్తున్న ధంకీ సినిమాలో నటిస్తున్న నివేదా ఆ తర్వాత మరో రెండు సినిమాలు డిస్కషన్స్ చేస్తున్నట్టు తెలుస్తుంది. తెలుగు ఆడియన్స్ తనపై చూపిస్తున్న ఈ ప్రేమని ఎగ్జైట్ అవుతున్న నివేదా పేతురాజ్ ఇక్కడ వరుస




ఛాన్స్ లు వస్తే చెన్నై నుంచి హైదరాబాద్ షిఫ్ట్ అవ్వాలని కూడా అనుకుంటుంది. తన నేచురల్ యాక్టింగ్ తో ఇచ్చిన పాత్రలకు పూర్తి న్యాయం చేస్తూ వస్తున్న నివేదా ఈమధ్య గ్లామర్ సైడ్ కూడా చూపించాలని ఫిక్స్ అయినట్టు తెలుస్తుంది. కెరీర్ లో ఫస్ట్ టైం ధంకీ సినిమాలో స్కిన్ షో చేసినట్టు తెలుస్తుంది. మరి ఈ టాలెంటెడ్ యాక్ట్రెస్ కూడా గ్లామర్ షో చేయడం మొదలు పెడితే మాత్రం అవకాశాలు వరుసగా వస్తాయని చెప్పొచ్చు.

# బాబోయ్.. మళ్లీ పెంచేసిన ముద్దుగుమ్మ

రాఘవేంద్ర రావు సినిమా కొత్త పెళ్లి సందడి సినిమాతో హీరోయిన్ గా తెలుగు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ముద్దుగుమ్మ శ్రీలీలా. ఈ అమ్మడు మొదటి సినిమాతో నిరాశ పరిచింది. పెళ్లి సందడి మినిమం కలెక్షన్స్ ను కూడా రాబట్టలేకపోయింది. అంతే కాకుండా మినిమం పాజిటివ్ రివ్యూలు కూడా రాలేదు. పెళ్లి సందడి ఫెయిల్ అయినా కూడా శ్రీలీలా కు భలే క్రేజ్ దక్కింది. అందంతో పాటు డాన్స్ విషయంలో మంచి మార్కులు పడ్డాయి. అంతే కాకుండా అందమైన ముద్దుగుమ్మ శ్రీలీలా ను చూడగానే చూపు తిప్పుకోనివ్వని అందం ఆమె సొంతం. అందుకే అందమైన శ్రీ లీలా పెళ్లి సందడి ఫ్లాప్ అయినా కూడా ఆఫర్లు దక్కించుకుంది. మొదటి సినిమా ఫెయిల్ అయినా కూడా పారితోషికం పెంచిన ఘనత ఈ అమ్మడికే దక్కింది. ధమాకా సినిమా తో తాజాగా శ్రీలీలా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. రవితేజ కు జోడీగా నటించిన ఆ సినిమా తో శ్రీలీలా క్రేజ్ మరింతగా పెరిగింది. దాంతో ఈ అమ్మడు మళ్లీ పారితోషికం పెంచేసింది అంటూ వార్తలు వస్తున్నాయి. శ్రీలీలా కమర్షియల్ గా ధమాకా సినిమాతో సక్సెస్ దక్కించుకున్న నేపథ్యంలో ఈ సారి మరింత ఎక్కువ రెమ్యూనరేషన్ ను పెంచినట్లుగా ఆమె తో సినిమా చేయబోతున్న వారు చెబుతున్నారట.






# ఇస్మార్ట్ నిధి చీరలో అందాల విందు



సవ్యసాచి మరియు మిస్టర్ మజ్ను సినిమాలతో హీరోయిన్ గా టాలీవుడ్ లో ఎంట్రీ ఇచ్చిన ముద్దుగుమ్మ నిధి అగర్వాల్. మొదటి రెండు సినిమాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పర్చడంతో ఈ అమ్మడి కెరీర్ ముందుకు సాగడం కష్టమే అని అంతా భావించారు. కానీ అనూహ్యంగా ఈ అమ్మడికి ఇస్మార్ట్ సక్సెస్ దక్కడంతో కెరీర్ లో దూసుకు పోతుంది.రామ్ హీరోగా పూరి జగన్నాధ్ దర్శకత్వంలో రూపొందిన ఇస్మార్ట్ శంకర్ సినిమా లో నిధి అగర్వాల్ హీరోయిన్ గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. ఆ సినిమా సూపర్ హిట్ అయిన వెంటనే పవన్ కళ్యాణ్ కు జోడీగా క్రిష్ దర్శకత్వంలో రూపొందుతున్న హరి హర వీరమల్లు సినిమా లో నటించే అవకాశం దక్కించుకుంది.సినిమాల్లో ఏ స్థాయిలోఅందాలను ఈ అమ్మడు ఆరబోస్తూ ఉంటుందో సోషల్ మీడియాలో అంతకు మించి అన్నట్లుగా ఈ అమ్మడి అందాల ఆరబోత ఉంటుంది. ఆకట్టుకునే ఫిజిక్ తో పాటు మంచి కలర్ ఇంకా బాడీ లాంగ్వేజ్ ఉన్న నిధి అగర్వాల్ ఏ ఫొటోలు షేర్ చేసినా కూడా జనాలు వావ్ అనాల్సిందే.

Printed, Published and Owned by Ramisetty srinivasarao, Rajupalem po and MD Guntur district,phone 8555001028,printed at Sri Kanaka Bhargav Off-Set Printters, Main Road, Anjaneya Colony, Reddypalem, Guntur-522009 (A.P)